1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

గురువారం జులై 18, 2024 www.navatelangana.com

రేపు విద్యుత్ వినియోగదారుల ఫోరం సమావేశం

నవతెలంగాణ -తాడ్వాయి



విద్యుత్ వినియోగదారులకు సమస్యల పరిష్కారానికి రేపు శుక్రవారం సీజీఆర్ఎఫ్-1(కన్స్యూమర్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ ఫోరం) సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో నిర్వహించనున్నట్లు విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ వినియోగదారుల ఫోరం టీజీ ఎన్పీడీసీఎల్, చైర్ పర్సన్ ఎన్వి వేణుగోపాలచారి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు విద్యుత్‌లో వోల్టేజ్ సమస్యలు, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్‌లు మార్చడం, లోపాలున్న మీటర్లు మార్చడం, సర్వీస్ పేరు మార్చడం, క్యాటగిరి మార్చడం, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, కరెంట్ బిల్లులో హెచ్చుతగ్గులు సరిచేయడం, విద్యుత్ బిల్లులు నూతన సర్వీస్ మంజూరు తదితర వాటిని ఫోరం అక్కడికక్కడే పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని తాడ్వాయి, గోవిందరావుపేట్, వెంకటాపూర్ (లక్ష్మీదేవి పేట్), ములుగు, మల్లంపల్లి మండలాల విద్యుత్ వినియోగదారులు ఉదయం 10:30 మధ్యాహ్నం 1:00 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

సీఐని విధుల నుండి తొలగించాలి

బహుజన సంఘాల డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి

అశ్వరావుపేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐపై వేగవంతంగా విచారణ పూర్తి చేసి విధుల నుండి తొలగించి అతనిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం స్వేరో, ఎస్ఎఫ్ఐ, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడిగా పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వేరో వరంగల్ జిల్లా సెక్రటరీ గారే జయరాజ్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల వేధింపుల వల్ల ఆత్మహత్యకు పాల్పడిన ఎస్సై శ్రీనివాస్ సూసైడ్ నోట్ ఆధారంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐపై ఇన్ని రోజులు గడుస్తున్నా కేసు నమోదు చేయకపోవడం కుట్ర పూరిత చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సై శ్రీనివాస్ తన సూసైడ్ నోట్‌లో పేర్లతో సహా వెల్లడించినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఐతో పాటు ఆత్మహత్య కు కారణమైన ఇతర పోలీసు అధికారుల పైన కూడా చర్యలు తీసుకోవాలని, ఎస్సై శ్రీనివాస్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన ఎస్సై ఉన్నతాధికారుల వేధింపులకు గురై ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత విచారకరమని, ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌ను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ రమేష్, దినేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



ఉరి వేసుకుని బాలిక ఆత్మహత్య

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని దేవిలాల్ తండాకు చెందిన గుగులోతు ఐశ్వర్య (16) మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై జి.వెంకన్ననాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఐశ్వర్య కల్లెడలోని స్థానిక ఆర్‌డిఎఫ్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. రోజు మాదిరిగానే మంగళవారం కాలేజీకి వెళ్లి మధ్యాహ్నం సుమారు రెండు గంటలకు ఇంటికి వచ్చిందని, సాయంత్రం సుమారు 6గంటల ప్రాంతంలో బాలిక ఐశ్వర్య మంచంపై పడుకొని ఉండి మెడకు ఉరి వేసుకున్నట్లుగా ఉందని, పక్కనే చీరకు ఉరి ముడి కలిగి ఉందన్నారు. బాలిక ఆ సమయంలో మూత్ర విసర్జన చేసుకున్నట్లుగా మంచం పక్కన ఆనవాళ్లు ఉన్నాయన్నారు. ఉరివేసుకొని చనిపోయినట్లుగా అనుమానం ఉందని తెలిపారు. తన కూతురు మరణానికి మండలంలోని రోళ్లకల్‌కు చెందిన మూడు ఛత్రపతిపై అనుమానం ఉందని, వీరికి ఈ మధ్యనే ఎంగేజ్మెంట్ అయిందని తను ఐశ్వర్యను రోజు కాలేజీకి తీసుకెళ్లేవాడని బాలిక తల్లి ఆరోపించింది. బాలిక తండ్రి గుగులోతు మాన్య ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.



విద్యుత్ తీగలకు మరమ్మతులు

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో 11కెవీ లైన్ నెంబర్ 12 ట్రాన్స్ఫార్మర్(భట్టుతండా ఫీడర్) విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్న క్రమంలో మంగళవారం 'ప్రమాదకరంగా విద్యుత్ తీగలు' అనే కథనానికి అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఏడీఈ చంద్రమౌళి తెలిపారు. 'నవతెలంగాణ'తో బుధవారం ఆయన మాట్లాడారు. ఇలాంటి సమస్యలు ఏమైనా ఉంటే మా దష్టికి తీసుకొస్తే మేము తప్పకుండా వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.



ఎస్సై దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు తాటి, పెద్ది

కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ అశ్వరావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తూ పై అధికారుల వేధింపులు తట్టుకోలేక ఇటీవల ఆత్మహత్య చేసుకొని మతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం ఎస్సై శ్రీనివాస్ దశదినకర్మ నిర్వహించి మాజీ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ.25వేల ఆర్థికసాయం చేవారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ శ్రీనివాస్, గాదగోని వెంకటేష్ గౌడ్, బానోతు సారంగపాణి, చెట్టుపల్లి మురళీధర్ రావు, నానబోయిన రాజారాం, మండల నాయకులు, తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జంపన్న వాగులో కొట్టుకుపోయిన ఆటో


చింతల్ క్రాస్ వద్ద ఘటన

తాళ్లతో ఒడ్డుకు లాగి కాపాడిన స్థానికులు

తప్పిన పెను ప్రమాదం..

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలో గత రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి మండలంలోని నార్లాపూర్ చింతల్ క్రాస్ వద్ద జంపన్న వాగు ఉదతంగా ప్రవహిస్తుంది. చింతల్‌క్రాస్ వద్ద ఆటో వేసుకొని పగిడాపూర్ గ్రామానికి చెందిన పొనక వినోద్ ఆయన (స్వగ్రామం) పడిగాపురంలోని ఇంటి నుండి ఆటోలో పస్రా వెళ్లే క్రమంలో వాగు దాటే ప్రయత్నం చేస్తుండగా ప్రవాహం ఎక్కువ ఉండటంతో ఆటోతో పాటు వ్యక్తి గల్లంతు అయ్యాడు. ఆటోని పట్టుకొని కొంత మేర వాగులో ఒక ఒడ్డుకు చిక్కుకోగా స్థానికులు డ్రైవర్ వినోద్‌ను తాడు సాయంతో బయటకు లాగారు. ఆటోలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.ఘటన స్థలానికి పస్రా సీఐ గద్ద రవీందర్, స్థానిక ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రజలు ఎవరూ వాగు దాటకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.



నల్లబెల్లి ఎస్సైని కలిసిన కాంగ్రెస్ గ్రామ కమిటీ

నవతెలంగాణ-నల్లబెల్లి

వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల పదవి బదిలీలలో భాగంగా నల్లబెల్లి ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై ప్రశాంత్‌బాబును బుధవారం నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బత్తిని మహేష్, కార్యదర్శి మోహన్, కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల గుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వేముల శేఖర్, కోటి, బిక్షపతి, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్

నవతెలంగాణ-చెన్నారావుపేట

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామానికి చెందిన లక్క విజయ్‌ను గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు.

22,061మంది రైతులకు మొదటి విడత రుణమాఫీ

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నేడు రైతు వేదికల వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రైతులతో సంబరాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ నెల 18న లక్ష రూపాయల వరకు మొదటి విడతలో రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్రమంలో వరంగల్ జిల్లాలోని 13మండలాలలోని రైతు రుణ ఖాతాల్లో ఈనెల 18వ తేదీన సాయంత్రం 4గంటల లోగా సొమ్ము జమ చేస్తూ అదే రోజు రైతు వేదికల్లో సంబంధిత మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుల సమక్షంలో రైతు రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఖిలా వరంగల్ మండలంలోని బొల్లికుంట రైతు వేదికలో పాల్గొంటారని, నర్సంపేట రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట రైతు వేదికలో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పాల్గొంటారని తెలిపారు.

మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణముగల లబ్ధిదారులు 22వేల61మంది



ఉన్నారని కలెక్టర్ తెలిపారు చెన్నారావుపేట మండలంలో 1296 మంది రైతులు, దుగ్గొండి మండలంలో 1900, గీసుకొండ మండలంలో 1387, ఖానాపూర్ మండలంలో 1297, ఖిలా వరంగల్ మండలంలో 345వరంగల్ మండలంలో 73, నర్సంపేట మండలంలో 2049, నెక్కొండ మండలంలో 2648, పర్వతగిరి మండలంలో 2550 రాయపర్తి మండలంలో 2909 సంగం మండలంలో 1957 వర్ధన్నపేట మండలంలో 1831మంది లబ్ధిదారులు ఉన్నారని కలెక్టర్ చెప్పారు. లబ్ధిదారుల వివరాల సమాచారం సంబంధిత ప్రజాప్రతినిధులకు, రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. నిధులు పక్కదారి పట్టకుండా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. రుణ మాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాలో జమ చేసుకుంటే బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ సంబురాలు

జిల్లాలోని రైతు వేదికల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసేందుకు రైతులు సమాయ మత్తవుతున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారు. గురువారం లక్ష రూపాయల రుణాలు ఒకే విడుతలో మాఫీ చేస్తూ రైతుల ఖాతాల్లో జమ అవుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ నెరవేరవుతున్నందున సంబురాలు జరుపుకోవడానికి అటు ప్రభుత్వం, ఇటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారు.

ఘనంగా బీరన్న బోనాల పండుగ

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి కొండా, మేయర్ సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని ఓసిటీ సిటీలో బుధవారం బీరన్న బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని బోనం ఎత్తుకొని పోచమ్మ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ నగర ప్రజలందరికీ బీరన్న బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పోచమ్మ తల్లి ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పీర్ల ఊరేగింపులో పాల్గొన్న మంత్రి సురేఖ

వరంగల్ నగరంలోని ఎల్‌బీ నగర్, చార్‌బౌలి ప్రాంతాల్లో భక్తి శ్రద్ధలతో జరిగిన మొహరం పీర్ల ఊరేగింపులో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీర్లను దర్శించుకొని పూలు, దట్టీలు సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ పుర్ఖాన్, ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ : మండలంలోని నాగారం గ్రామంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కురుమ సంఘం కులస్తులు బీరన్నను కొలుస్తూ నైవేద్యాలతో ప్రసాదాలు చేసి బీరన్నకు బోనాలు సమర్పించారు. ఈ సంధర్భంగా కురుమ కుల సంఘం బొట్టు పెద్దమనుషులు మీరాల మల్లయ్య, అటికే పెద్ద కట్టయ్యలు మాట్లాడుతు తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కురుమ సంఘం కులస్తులు బీరన్నకు బోనాలు చేయడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. కురుమ సంఘం అధ్యక్షులు కంచ ఐలయ్య ఉపాధ్యక్షులు మీరలా కుమారస్వామి మాట్లాడుతు పంట పైరులు సమద్ధిగా పండాలని, గొల్ల కురుమలకు గొర్లు సమద్ధిగా పెరగాలని, పిల్ల పాపలతో అష్టైశ్వర్యాలతో కుటుంబాలు కలకాలం సంతోషంగా ఉండాలని తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బీరన్నకు నైవేద్యాలతో బోనాలు చేస్తు మొక్కులు చెల్లించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం కులస్తులు, మహిళలు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : తొలి ఏకాదశి పురస్కరించుకొని మండల కేంద్రంలో బీరన్న గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన ఆలయంలో బుధవారం గొల్ల కురుమల ఆధ్వర్యంలో బీరన్న బోనాలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి ఆడపడుచులు నెత్తి మీద బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో యువకులు డిజె స్టెప్పులతో ఊరేగింపుగా వచ్చి బోనాలు సమర్పించి మొక్కులు నైవేద్యం చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద కుండే కట్టయ్య, సారీ గొల్ల రవి, కుండే సురేష్, పోషాలు, కుండే కొమురయ్య,కుండే కుమారస్వామి, సుధాకర్,కోరే కుమారస్వామి, మంగ సదయ్య, రవితేజ, భూష బోయినసాంబయ్య, కొమురయ్య, చీర కుమారస్వామి, మజ్జిగ కుమారస్వామి, కంప సారయ్య,రాములు, ఆరెకటయ్య, మల్లికార్జున్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల త్యాగాల ఫలితమే ఎస్సీ, ఎస్టీ చట్టం

నవతెలంగాణ-నర్సంపేట

కారంచేడు దళితుల త్యాగాల ఫలితమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సాధించబడిందని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గన్నారపు సరోజన అన్నారు. బుధవారం కారంచేడు దళిత మతవీరుల సంస్మరణ సభ పట్టణంలో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజన మాట్లాడుతూ 1985 జూలై 17న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా కారంచేడు అనే గ్రామంలో దళితులను హత్యా సంఘటన యావత్తు ప్రపంచాన్ని కలవరపెట్టిందన్నారు. తాగునీటి చెరువు నీటిని దళితులు కులాల తీసికెళుండగా కలుషితం అయిందని అగ్రవర్ణ కులాలకు చెందిన వారు మరణాయుధాలతో ఆరుగురిని అక్కడికక్కడే హత్య చేసి మారణహోమానికి పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.



కారంచేడు మారణకాండకు నేటితో 39 యేండ్లు అయిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే చక్రవర్తి మాట్లాడుతూ రాజకీయంగా, సామాజికంగా కులం పోషిస్తున్న పాత్రను, ముఖ్యంగా దళితుల స్థితిగతులను దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చిన ఘటన కారంచేడు అన్నారు. దళిత మత వీరుల త్యాగాల ఫలితంగానే ఎస్సీ, ఎస్టీ చట్టం సాధించుకున్నామని అంటరానితనానికి వ్యతిరేకంగా మాట్లాడటం ప్రశ్నించడమే ఆత్మ గౌరవం అని ఆత్మ గౌరవాన్ని ప్రకటించుకోవడమే దళిత మతువీరులకు ఇచ్చే ఘన నివాళి అన్నారు.

బిబిఆర్ఎస్ నిరంకుశ పాలను వద్దని ప్రజా పాలన కావాలనీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా దళిత, పీడిత ప్రజలపై దాడులు పెరిగాయి తప్ప ఏమాత్రం తగ్గలేదన్నారు. దళితులు సంఘటితమై ఈ దాడులను ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ గోవింద్ , సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గన్నరపు సరోజన, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే.చక్రవర్తి, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారపు సరోజన, రైతు సంఘం నాయకులు యు. రామచంద్రయ్య ఈ.గోవింద్, తంపుల మొగిలి, ఈ. సైదమ్మ , చైతన్య భారతి, గుండె ప్రమోద్, ఎర్ర మోహన కష్ణ, గడ్డం సరోజన, దూడల సుజాత, చిన్నారి బొరుగుల సరిత, తాండ్ర సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ఆత్మహత్య కారకులను శిక్షించే వరకు పోరాటం

ఎస్సై శ్రీనివాస్‌ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్

నవతెలంగాణ-నల్లబెల్లి

అశ్వరావుపేట దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్‌రెడ్డితో పాటు నలుగురు కానిస్టేబుళ్లను తొలగించి అరెస్టు చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని దళిత బహుజన ఫ్రంట్ డివిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో బుధవారం ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ యాది సభకు విచ్చేసిన ఇతర ప్రాంతాల దళిత సంఘాల నేతలు,



తోటి పోలీసు ఉద్యోగులు, మిత్రులు హాజరయ్యారు. ఈ సభలో శంకర్ మాట్లాడుతూ దళిత బిడ్డ ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సంపాదిస్తే కులం పేరుతో అవమానించి మానసికవేదనకు పాల్పడంతో ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితికి ఏర్పడడానికి కారకులైన వారిని అత్యానేరం కింద అరెస్టు చేసి శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ భార్యకు గ్రూప్ వన్ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విచారణ పేరుతో కాలయాపన చేయడం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి బి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, వివిధ దళిత సంఘాల నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా దళిత నాయకులు, సురేష్, కరుణాకర్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'ఆదివాసుల ఆత్మబంధువు సీతక్క' పుస్తకం ఆవిష్కరణ

రచయిత కడియాల సురేష్‌ను సత్కరించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన యువ సాహిత్య రత్న, ప్రముఖ సామాజిక రచయిత కడియాల సురేష్‌కుమార్ రాసిన ఆదివాసుల ఆత్మబంధువు సీతక్క... పుస్తకాన్ని ప్రజాభవన్‌లో బుధవారం ములుగు ఎమ్మెల్యే మంత్రి సీతక్క ఆవిష్కరించారు. స్వశక్తితో ఎదిగిన ములుగు



ప్రాంతవాసి ధనసరి సీతక్క సురేష్ రాసిన ఆదివాసుల ఆత్మబంధువు సీతక్క.. పుస్తకాన్ని ఆవిష్కరించి పుస్తక రచయిత కడియాల సురేష్‌ను శాలువాతో సన్మానించారు. ఈ పుస్తకంలో సీతక్క జీవితం, ఉద్యమం, పోరాటాల గురించిన అనేక వివరాలు సేకరించి పొందుపరచినట్టు రచయిత తెలిపారు. పుస్తకంలో లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్ రాములు ముందు మాటలు రాశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా నాయకులు మహిమ రాజ్, సుష్మ కుమారి, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పొంగిన బొగత జలపాతం

నవతెలంగాణ-వాజేడు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తెలంగాణ నయాగార జలపాతం ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తుంది. తెల్లటి పాలనలుగా నురగవలె 50 అడుగుల ఎత్తు నుంచి నీటి దారలు జాలు వారుతూ పర్యటకులను కట్టిపడేస్తుంది. మూడు రాష్ట్రాల ప్రజలు వేలాదిగా తరలివస్తు రోజంతా జలపాతంగా వద్ద ఆనందంగా గడుపుతున్నారు. జలపాతం ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తుండటంతో జిల్లా అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. బొగత ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్విమ్మింగ్‌పూల్‌లో ప్రవేశం లేదని, స్నానాలకు నీటిలోకి దిగకూడదని,పర్యాటకులు అప్రమత్తంగా ఉండి సహకరించాలని కోరారు.



జబ్బకు సంచి.. చేతిలో కర్ర

కారడవిలో డీఎంహెచ్ఓ బస

ప్రమాదకర గుట్టలు, వాగులు దాటి వైద్యం

వైద్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందజేత

నవతెలంగాణ-వాజేడు

జోరు వాన ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్న వాగులు దాటుతూ అటవీ ప్రాంతంలో ఉన్న 11కుటుంబాలను కలిసి వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని వైద్యం అందించేందుకు, ములుగు జిల్లా వాజేడు మండలం దట్టమైన అటవీ ప్రాంతంలో వున్న పెనుగోలు ఆదివాసీ గ్రామాన్ని ములుగు జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య సందర్శించారు. మంగళవారం వాజేడు ప్రభుత్వ వైద్యశాల సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతంలో వున్న పెనుగోలు గ్రామాన్ని సందర్శించి ఒక రాత్రి బస చేసి గ్రామం లో వున్న వైద్య పరీక్షలు,మలేరియా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో సంభవించే కీటక జనిత, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండి, వ్యాధి నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. మూడ్రోజులకు మించి నీటి నిల్వలు ఉండకుండా చూడాలని, దోమతెరలు వాడకం పై అవగాహన కల్పించి,అనంతరం 11కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొమరం మహేందర్ చిన్ని వెంకటేష్ రమేష్ సహాయకులు ఆదినారాయణ ధర్మయ్య ముద్దయ్యలు పాల్గొన్నారు.

ఆలకుంట రమేష్ మతి తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్

నవతెలంగాణ-తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ఆలకుంట రమేష్ మతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. నిన్న రోడ్డు ప్రమాదంలో మతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట రమేష్ అంత్యక్రియల్లో, నాయకులతో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఆలకుంట రమేష్ ఎంతో సేవ చేశారని ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పోలీస్ సంపత్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుల వెంకన్న, సీనియర్ నాయకులు జంగా వెంకటరామిరెడ్డి, నర్సాపూర్ మాజీ సర్పంచ్ నరసింహస్వామి, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడం మల్లయ్య, నాయకులు భూషబోయిన రవికుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్, కష్ణస్వామి, శేఖర్, సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా తొలి ఏకాదశి పండగ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా తొలి ఏకాదశి పండుగను బుధవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రైతులు మహిళలు అధిక సంఖ్యలో స్థానిక ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో జొన్నలను వేయించగా వచ్చిన పేలాలను పిండిగా చేసి అందులో తీపి పదార్థాలను కలిపి దేవుడికి తొలి నైవేద్యంగా సమ ర్పిస్తారు. అనంతరం కుటుంబ సభ్యులందరికీ సత్తు పిండిని పంచుతారు.

ఘనంగా మొహర్రం పండుగ

చెన్నారావుపేట : మండలంలోని అన్ని గ్రామాల్లో మొహర్రం పండుగను ఘనంగా నిర్వ హించారు. నెలవంక కనిపడంతో ఈ నెల 8వ తేదీ నుంచి ఇస్లామీకు క్యాలెండర్లో తొలినెల మొహర్రం ప్రారంభమైంది. మొ హర్రం నెలవంక కనిపించగానే గ్రామాలలో పీట్ల కొట్టాల వద్ద పీట్లు నెలకొల్పి పది రోజుల పాటు కులమతాలకు అతీతంగ పండగ వాతావరణం గ్రామాలలో నెలకొంది.

2

నవతెలంగాణ

హనుమకొండ

గురువారం జులై 18, 2024 www.navatelangana.com

రుద్రేశ్వర స్వామిని దర్శించుకున్న కుడా చైర్మన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈరోజు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండలోని వేయిస్తంబాల దేవాలయం రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధి, స్థితిగతులపై ఆలయ ఈవోతో, ప్రధాన అర్చకులతో చర్చించారు. అతి పురాతన కాకతీయుల నాటిఎంతో ప్రాశస్త్యం గల దేవాలయంగా ఆలయం ప్రసిద్ధిపొందిందన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలే ప్రపంచ దేశాలకు ఆదర్శం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలే ప్రపంచ దేశాలకు ఆదర్శమని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ అధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కట్ట మైసమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకుల మనకు వారసత్వంగా అందించిన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలలో సైన్స్ దాగి ఉందన్నారు. ప్రపంచ దేశాలు మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తుంటే మన యువతమాత్రం విదేశీ సంస్కృతిని అవలంబించడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా మన వారసులకు మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పి ఆదర్శంగా నిలవాలన్నారు.

ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి వాకర్స్‌అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పావుశెట్టి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఆరెళ్ళి వెంకటేశం, కోశాధికారి కోడెల మురళి, సంయుక్త కార్యదర్శి పర్శంసతీష్, గౌరవ సలహాదారులు పర్శం వెంకటయ్య, ఎడ్ల సుధాకర్, బరుపటి జగదీశ్వర్, వాకర్స్ అకుతోట దయాకర్, పోతరాజు ప్రభాకర్, తిరుపతి, రమేష్, రాజు, స్వామి, కుమార్, సురేష్, రమేష్, చంద్రమౌళి, రామరాజు, సదయ్య, శీలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చల్లా పరామర్శ

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని రాయపర్తిలో ఇటీవలే మృతిచెందిన మారం కనికరెడ్డికు టుంబ సభ్యులను బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శిం చారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కు టుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ ఉదయమే సుప్రభాత సేవ, పంచామత అభిషేకాలు, అర్చనలు నిర్వహించి తొలి ఏకాదశి విశిష్టతను తెలియజేశారు. భక్తులు పెద్దసంఖ్యలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాచర్ల రాజేం దర్ గుండెపోటుతో అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న ఎస్ఎస్‌సీ 1992-93 బ్యాచ్ మిత్రులు రాజేందర్ కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ. 28 వేల సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తోటి స్నేహితులు ఎలాంటి ఆపదలో ఉన్న మేమంతా కలిసి మాకు తోచిన సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,లక్ష్మి రాజు,నత్తి ఆనంద రావు, మాచర్ల రఘు, రేవూరి రత్నాకర్‌రెడ్డి, విలాసాగరపు లింగమూర్తి, నాగరాజు, నాగెల్లి ఆంధ్రయ్య, తూముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని చౌటుపర్తి గ్రామానికి చెందిన ఆర్ఎంపి బిట్ల సత్యం తండ్రి సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో నడికుడలో మిత్రుడిని పరామర్శించి సాంబయ్య భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం మండల కమిటీ తరపున రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ పరామర్శలో మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, కోశాధికారి మార్త సురేష్, స్థానిక ఆర్ఎంపీలు తోంబురపు రజనీకాంత్, లోకటి నగేష్, బైరి సుధీర్‌కుమార్, అడికిచెర్ల అశోక్, గడల ప్రశాంత్ తదితరులున్నారు.

డిహెచ్‌పిఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ధర్మసాగర్



దళిత హక్కుల పోరాట సమితి మండల కమిటీని జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ కార్యదర్శి రొంటల దేవా ఆధ్వ ర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీనవర్గాలపై జరుగుతున్న దాడులపై డీహెచ్‌పీఎస్ అనేక పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ దేశంలోఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ కులాలు ఆర్థిక వెనుకబాటు తనానికి ఈ పాలకులు గురి చేస్తున్నారని అన్నారు. హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని, దళితులు తమ హక్కులకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా రాజారపు రత్నం, అధ్యక్షులుగా కొలిపాక హరీష్, ఉపాధ్యక్షులు బైరపాక రవి, సహా య కార్యదర్శి ఆకారపు అరుణ్,రాజారపు దేవయ్య,కోశాధికారిగా కనకం హరీష్, కార్యవర్గ సభ్యులుగా కిమ్మె సారపు శీను, మేడి నిఖిల్, గుండేటి సందీప్, పసునూరి అనిల్, కొలిపాక అనిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారం

నవతెలంగాణ-ఐనవోలు

వెంకటాపురం ఉన్నత పాఠశాల పదవతరగతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పిండి సంతోష్ వారి మిత్రులు (చికాగో నగరం) ప్రోత్సాహకంగా నగదు పురస్కారం అందజేశారు. మాదాసి రమ్య కు రూ.10 వేలు, మేటే చైతన్య కు రూ.5 వేలు, మారపాక చరణ్ కి రూ.5వేలు వ్యక్తిగత ఖాతాల్లో జమచేశారు. విద్యార్థులను ఆశీర్వదించి నగదు అందించి ప్రోత్సహించిన పిండి సంతోష్ వారి మిత్రులు (చికాగో) కు హెచ్‌ఎం కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు వారి భావి జీవితంలో ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షిస్తున్న ఉపాధ్యాయబృందం, అమ్మ ఆదర్శ కమిటీ తల్లిదండ్రులు అభినందించారు.

నూతన సీసీ రోడ్ల శంకుస్థాపన : చైర్‌పర్సన్ అనితరామకృష్ణ

నవతెలంగాణ-పరకాల



మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమా రఘుపతిగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నూతన సిసి రోడ్లు నిర్మాణపనుల ప్రారంభానికి ఏర్పాటు చేయగా స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సోదాఅనిత-రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులతో పాటు ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. రానున్న వర్షాకాలం దష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య-రమేష్, నాయకులు ఎన్ఎస్‌యుఐ జాతీయ కో-ఆర్డినేటర్ మార్క అభినవ్ గౌడ్, కొక్కిరాల స్వాతి- తిరుపతిరావు, మహమ్మద్ అలీ, రజినీకాంత్, శివ, శంకర్, జెమిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తొలిఏకాదశి పర్వదిన వేడుకలు







నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదవ కులస్తులు తమ ఆరాధ్య దైవమైన బీరన్న దేవునికి, ముదిరాజ్ కులస్తులు తమ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. డప్పుచప్పుల మధ్య మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలి వెళ్లడంతో పండుగ వాతావరణం నెలకొంది. బీరన్న, పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించి సల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కులస్తులు పెద్ద లు, మహిళలు పాల్గొన్నారు. మండలంలోని పెద్దకొడపాకలో గొల్ల కురుమలు తమ ఆరాధ్య దైవమైన బీరన్న దేవునికి తొలి ఏకాదశిని పురస్కరించుకొని బుధవారం బోనాలు సమర్పించారు. డోలు వాయిద్యాల నడుమ మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా బీరన్న ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించి నైవేధ్యం సమర్పించారు. పాడి పంటలతో తులతూగాలని, చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి యువత రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, రవి, రాజు, రంజిత్, శివ, అశోక్, చిట్టి రమేష్, ముజిగిరి వేణు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలోని పెంచికల పేట గ్రామంలోని బీరన్న బోనాలు పండుగ అంగరంగ వైభవంగా బీరన్నా కురమ కులస్తులు జరుపుకున్నారు. ఇంటికో బోనం ఎత్తుకొని పిల్లా పాపలతో కుటుంబ సమేతంగా బీరన్న దేవాలయానికి డప్పు వాయిద్యాల మధ్య, విన్యాసాలతో దేవాలయానికి చెరుకున్నారు. తొలుత మహంకాళి అమ్మవారికి పూజలు చేసి, కామరాతి సమేతుడైన బీరన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ధూప దీపాలతో నైవేద్యాలు సమర్పించారు. చివరిగా పోతు లింగన్న దేవునికి గోర్రెలు బలి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మండలంలోని పెంచికలపేటలో బుధవారం బీరన్న బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి పాల్గొని బీరన్న దేవుని బోనం ఎత్తుకొని దేవాలయానికి వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు కురవాలని, పాడి పంటలు బాగా పండాలని రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ దేవుని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, అలువాల రవి, యూత్ మండల అధ్యక్షులు మై పాల్ రెడ్డి, పెద్దాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు మనోవర్ధన్, కామారం అధ్యక్షుడు రాజు ఉడుత రాజేందర్, ఎగితే లింగన్న తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మండల కేంద్రంలో గొల్ల కురుమలు ప్రతీ యేటా జరుపుకునే భీరన్న బోనాల పండుగ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండెల దీవించాలని భీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గొల్ల కురుమలు తెచ్చిన బోనాలను భీరన్నకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, కోరే కుమారస్వామి, కాలే యాదగిరి, నంద అనిల్, నంద రవి, దాడి రాజు, కాలే చందర్, కాలే రవీందర్, దాడి రాజు, దాడి చిరంజీవి, అట్ల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

కేర్ డయాబెటిస్ సెంటర్‌లో కార్డియాలజీ సేవలు ప్రారంభం

- డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

డయాబెటీస్‌తో బాధపడుతున్న వారికీ అన్ని సేవలు ఒకే చోట అందుబాటులోకి తీసుకురావాలి అనే సంకల్పంతో కేర్ డయాబెటిస్ సెంటర్‌లో గుండె పరీక్షలకు సంబంధించిన పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నిర్వాహకులు డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం హనుమకొండ లోని విజయటాకీస్ సమీపంలో కేర్ డయాబెటిస్ సెంటర్‌లో కార్డియాలిజీ సేవలను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోగులకు 2 డికో, టీఎంటి అల్ట్రాసౌండ్ పరీక్షలు అందుబాటులో ఉంటాయని దీనిని డయాబెటిస్ పేషెంట్స్‌గా పిలువబడుతుందని, నగర ప్రజలు సద్వినియోగపరుచుకోవాలన్నారు. డయాబెటిస్ ఉన్నవారికి 2 నుండి 4 రేట్లు గుండె జబ్బులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారిలో మరణానికి ప్రధానమైన కారణం గుండె జబ్బులు, అదుపులో లేని షుగర్ వలన రక్తనాళాలు దెబ్బతింటాయి , దీని వలన గుండె పోటు వచ్చే ప్రమాదం ఉంది అని , డయాబెటిస్ ఉన్నవారు ప్రతి సంవత్సరానికి ఒకసారి పూర్తి స్థాయి గుండె పరీక్షలు చేసుకోవాలి అని డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్డియాలజీ కన్సల్టెంట్ డాక్టర్ మాధవి, డాక్టర్ సాయిని వందన, డాక్టర్ నవనీత్, డాక్టర్ రోహిత్, డాక్టర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సైడ్‌కాలువ లేక రోడ్డుపై నిలిచిన వరదనీరు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నుండి ఆత్మకూర్ మండల కేంద్రం వరకు రోడ్డు విస్తర ణ పనులు చేపట్టగా, శాయంపేట గ్రామంలో రోడ్డు నిర్మాణం కోసం సైడ్ కాల్వలను తొలగించారు. రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేశారు. కొత్తగా సైడ్ కాలువలను నిర్మాణం చేపట్టకపోవడంతో ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకే రోడ్డుపై వరద నీరు నిలిచి చిన్నపాటి తటాకాన్ని తల పిస్తున్నాయి. రోడ్డుపై వాహనాలు వెళ్ళున్నప్పుడు వరద నీరు సమీపంలోని వాణిజ్య సముదాయాలపై ఎగిసి పడుతూ ఉండడంతో వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో కుంభవృష్టితో వర్షాలు కురిస్తే తమ పరిస్థితి ఏమిటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సైడ్ కాలువ నిర్మాణం చేపట్టి వరద నీరు కాలువల గుండా వెళ్లేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీసీ డీలక్స్ మహిళా ప్రయాణికులకు లక్కీడ్రా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆర్టీసీ డీలక్స్‌బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణీకులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులను అంద జేస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయ భాను తెలిపారు. బుధవారం హనుమకొండ బస్టాండ్‌లో హనుమకొండ-ఉప్పల్-హైదరాబాద్ రూట్‌లో తిరిగే డీలక్స్ బస్సులకు సంబంధించి మహిళ ప్రయాణికుల లక్కీ డ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎం పాల్గొని డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ఇందులో కొత్తగూడెంకు చెందిన మండల రాజ్యం (ప్రథమ), వరంగల్ ఎస్‌బీహెచ్ కాలనీకి చెందిన ఎం ఊర్మిళ (ద్వితీయ), హను మకొండ గుడిబండల్ కు చెందిన మౌనిక (తృతీయ)లు ఉన్నారు. అనంతరం ఆర్ఎం మాట్లాడుతూ డీలక్స్ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులకు ప్రతినెల 1,16వ తేదీలలో ఈ గిఫ్ట్ స్కీం ద్వారా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

లక్కీడ్రాలో బహుమతి గెలుపొందిన మహిళా ప్రయా ణికులు హనుమకొండ డిపోలో సంప్రదించి తమ బహుమతులను తీసుకెళ్లవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్స్ కే భాను కిరణ్, మాధవరావు, వరంగల్ -1డిపో మేనేజర్ వి మోహన్ రావు, వరంగల్-2 డిపో మేనేజర్ జి.సురేష్, జనగామ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న, తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి, మహబూబాబాద్ డిపో మేనేజర్ శివప్రసాద్, భూపాల్ పల్లి డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నల క్ష్మి, పరకాల డిపో మేనేజర్ రవిచందర్, హనుమకొండడిపోమెకానిక్ సూపర్‌వైజర్‌వి.చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కెఎస్.రావులు పాల్గొన్నారు.

ఏడిఎంఎస్ బైక్ షోరూం ప్రారంభం

నవతెలంగాణ-పరకాల



పట్టణంలోని భూపాలపల్లి రోడ్డులో నూతనంగా ఏడిఎంఎస్ ఎలక్ట్రానిక్ నూతన బైక్ షోరూంను బుధవారం స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనితరామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో కాలుష్యరహిత సమాజ నిర్మాణానికి ఎలక్ట్రిక్ వాహనలు దోహదపడతాయన్నారు. అనంతరం ఎడిఎంఎస్ బైక్ షోరూం నిర్వాహకులు మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ , డాక్టర్ పెసర్ విజయ్ చందర్‌రెడ్డి, ఏసీపీ కిషోర్ కుమార్‌లను శాలువాతో సత్కరించారు. అనంతరం పట్టణంలోని భూపాలపల్లి రోడ్డులో నూతనంగా ప్రారంభించిన ఏడిఎంఎస్ ఎలక్ట్రానిక్ బైక్ షోరూంను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పూలమాలల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కొయ్యడ శ్రీనివాస్, గంట కళావతి, వ్యాపార నిర్వాహకులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

తనిష్క్ జువెలర్స్‌లో వజ్రాభరణాల మహోత్సవం

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

ప్రపంచంలోనే పేరెన్నిక గన్న ప్రముఖ బంగారు వజ్రాభరణాల విక్రయదారు టాటా వారి ఉత్పాదన తనిష్క్ జువెలరీ స్టోర్ హనుమకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈనెల 18 నుండి ఫెస్టివల్ ఆఫ్ డైమండ్స్ వజ్రాభరణాల మహోత్సవం ప్రారంభమవుతుందని తనిష్క్ ఫ్రాంచైస్ మేనేజింగ్ పార్టనర్ యశోద నారాయణరావు తెలిపారు. సహజ సిద్ధమైన అత్యున్నత నాణ్యత అద్భుతమైన ఆశ్చర్య పొందే డైమండ్స్ మేళా ఈనెల 18 నుండి ప్రారంభమవుతుందన్నారు. పాత బంగారం మార్పిడి సౌకర్యం ఉందని పాత బంగారం మార్పిడి పై పూర్తివిలువ 100శాతం పొందవచ్చును. ఈ అవకాశాలు ప్రజలు వినియోగించు కోగలరని యశోద నారాయణరావు అన్నారు.

సీఎం ముఖాముఖి వీసీకి రైతులు తరలిరావాలి

నవతెలంగాణ-శాయంపేట

రైతులకు రూ.1లక్షలోపు రుణమాఫీ పథకాన్ని గురువారం ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్న దృష్ట్యా వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని మండల రైతులందరూ వీడియో కాన్ఫ రెన్స్ పాల్గొనాలని మండల వ్యవసాయఅధికారి గంగాజమున బుధవారం తెలిపారు. మండలంలోని పెద్దకోడపాక రైతు వేదికలో రుణమాఫీ ప్రారంభ కార్యక్రమాన్ని రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించి నట్లు తెలిపారు. అనంతరం ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రైతుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

భక్తులకు శాకాంబరి అలంకరణలో దర్శనం

నవతెలంగాణ-ఐనవోలు



మల్లికార్జున స్వామి దేవస్థానములో తొలిఏకాదశి పండుగ సందర్భంగా ఉ.5 నుండి 7 వరకు మహాగణపతి పూజ, మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమం జరిగినది. గత ఏడాది మాదిరిగా ఆకేరు వాగు నుండి కొత్త జలాలను అర్చక స్వాముల వేద మంత్రోచ్ఛరణతో తీసుకువచ్చి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు గ్రామస్తులు బిందెలతో నీరుతెచ్చి లింగానికి అభిషేకం చేశారు. ఉదయం 7 గం నుండి అమ్మవారు శాకాంబరీ అలంకరణలో దర్శనమిచారు. తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు, నాయకులు, గ్రామస్తులు శ్రీ స్వామి వారిని అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ, గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతుల జీవితాల్లో వెలుగు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్టంలో సార్వత్రిక ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమల్లు రంజిత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను, గిట్టుబాటు ధర కల్పించడంలో, అకాలవర్షంతో నష్టపోయిన రైతులను కౌలు రైతులను పట్టించుకున్న నాయకుడే లేడని కనీసం ఎరువులు విత్తనాలు కూడా సకాలంలో సరఫరా చేయలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో తెలంగాణ రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2లక్షల రుణాన్ని మాఫీ చేస్తుందని తెలిపారు.

ప్రభుత్వం పై ఆర్థిక భారం పడుతున్న అప్పులు వెంటాడుతున్న రైతులు సంక్షేమం కోసం ఆ భారాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA

O.S.NO. 63 OF 2024

Between:-

Mirapally Venkata Shiva Naga Laxmi ...Plaintiff

AND

1. The State of Telangana., through District Collector, Hanumakonda District,
2. The Tahasildar, Hanumakonda District,
3. To Whomsoever it may concern ...Defendants

To,

D-3. Whom so ever it may concern

Whereas the above Plaintiff has filed the O.S. against you for grant of declare the plaintiff as Legal heir of deceased Smt. Devarajugattu Mangamma.

Take the notice that the above case is posted for appearance and therefore you are warned to appear before the above Hon'ble court on 08-08-2024 at 10.30. A.M.and file counter if any otherwise case will be heard and decided against you by setting you exparte.

//BY ORDER OF THE COURT//

DUDAM VENKATESH
BOYA SAMPATH
Advocates,
H.No. 1-7-819/3,
Shanthi Nagar, Road No.14,
Dated: 18-07-2024 **Hanamkonda**

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానము హన్మకొండ

I.A. NO. 284 OF 2020
O.S. NO. 1294 OF 2020

Between :-

పులి రాంరెడ్డి ...వాది

మరియు

క్రిష్టాది సాయిరాం మరియు మరొకరు ...ప్రతివాదులు

నోటీసు & సమను

To,

మొదటి ప్రతివాది

క్రిష్టాది సాయిరాం S/o. భద్రయ్య, H.No.3-177, సీతంపేట గ్రామం, హసన్‌పర్తి మండలం

ఇందుమూలంగా తెలియ చేయునది ఏమనగా పైన తెల్పిన వాది అయిన పులి రాంరెడ్డి గారు మీపై పైన తెల్పిన గౌరవ న్యాయస్థానము నందు ఈ క్రింద తెలుపబడిన షెడ్యూలు ఆస్థిపై దావా వేసి యున్నారు. అట్టి దావా నందు గౌరవ న్యాయస్థానం వారు మొదటి ప్రతివాది అయిన మీకు I.A. 284 of 2020 నందు నోటీసులు మరియు O.S. 1294/2020 నందు సమన్లు ఎన్నిసార్లు పంపినను తీసుకోకుండా తిరస్కరిస్తున్నందున గౌరవ న్యాయస్థానం వారు పత్రికా ప్రకటనకు ఆదేశించినారు.

కావున మొదటి ప్రతివాది అయిన మీకు తెలియచేయునది ఏమనగా తేది.09-08-2024 రోజున ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరు. లేనిచో పై దావాను మీ పరోక్షమున విచారించబడును.

షెడ్యూలు ఆస్థి :- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హసన్‌పర్తి మండలం బీమారం పరిధిలోని సర్వే నంబరు 141/2/1 ప్లాటు నంబరు B13నంబరులోని 150 చ.గజాల ఖాళీ ప్లాటు

// న్యాయస్థానం వారి ఆదేశాలతో //

సి. విద్యా సాగర్ రెడ్డి, అడ్వకేట్
ఇ.నెం. 1-7-427/1, రెవెన్యూకాలనీ
హనుమకొండ

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయస్థానము హన్మకొండ

E.P.NO 86 OF 2021

Between :-

చందుపట్ల రమణారెడ్డి మరియు ఇతరులు ...డిక్రీహోల్డర్లు

మరియు

ఐత్తుల చంద్రమౌళి మరియు ఇతరులు ...జడ్జిమెంటు డిబేటర్లు

నోటీసులు

To,

- జడ్జిమెంట్ డిబేటరు నంబరు 6)
కొల్తి. రెడ్డయ్య S/o. రామయ్య, R/o. బుజ్జారిగూడెం గ్రామం, ఖమ్మం జిల్లా

- జడ్జిమెంట్ డిబేటరు నంబరు 8)
గీస కనకయ్య S/o. యెల్లయ్య, R/o. యెంపేడు గ్రామం, చిట్యాల మండలం

- జడ్జిమెంట్ డిబేటరు నంబరు 9)
నడముసుల రాధాక్రిష్ణ S/o. దశరథరామయ్య, H.No. 9-4-79, చార్‌బౌళి, వరంగల్.

ఇందుమూలంగా తెలియచేయునది ఏమనగా పైన తెల్పిన డిక్రీహోల్డర్లు అయిన చందుపట్ల రమణారెడ్డి మరియు ఇతరులు జడ్జిమెంటు డిబేటర్లు అయిన ఐత్తుల చంద్రమౌళి మరియు మరికొందరిపై పైన తెల్పిన గౌరవ న్యాయస్థానము నందు పైన తెల్పినటువంటి EP దావా వేసి యున్నారు. అట్టి దావా నందు గౌరవ న్యాయస్థానం వారు 6,8,9 జడ్జిమెంటు డిబేటర్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా తిరస్కరిస్తున్నందున గౌరవ న్యాయస్థానం వారు పత్రికా ప్రకటనకు ఆదేశించినారు.

కావున మీకు తెలియచేయునది ఏమనగా తేది.29-08-2024 రోజున ఉదయం 10-30 గం॥లకు 6,8,9 జడ్జిమెంటు డిబేటర్లు అయిన మీరు స్వయంగా గాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరు. లేనిచో పై దావాను మీ పరోక్షమున విచారించబడును.

// న్యాయస్థానం వారి ఆదేశాలతో //

సి. విద్యా సాగర్ రెడ్డి, అడ్వకేట్
ఇ.నెం.1-7-427/1, రెవెన్యూకాలనీ,
హనుమకొండ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
గురువారం జులై 18, 2024 www.navatelangana.com

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు అందించడం జరుగుతుందని కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలతో పశుగ్రాసం పెంపకంపై పాడి రైతులకు పశు సంవర్ధక శాఖ నుండి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పశుగ్రాస విత్తనాలను నాటేందుకు భూమిని ఏ విధంగా చదును చేయాలి?, వాటిని ఎలా విత్తాలి? నీటి తడులు ఏ విధంగా పెట్టాలి? ఏ దశలో గడ్డిని సేకరించాలి? కోసిన గడ్డి వృథా కాకుండా ఎలా వినియోగించుకోవాలి?' అనే అంశాలపై పాడి రైతులకు అధికారులు సూచనలు ఇచ్చారు. పశువులకు గ్రాసం కొరత తీరేందుకు ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఆవులు, గేదెలు ఉన్న పాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పశుగ్రాస విత్తనాలపై 75 శాతం వరకు రాయితీ ఇస్తుందన్నారు. భూపాలపల్లి మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో గడ్డి విత్తనాలను అందుబాటులో ఉన్నాయని కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉప్పొంగిన మోరంచవాగు..

నిలిచిపోయిన రాకపోకలు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని వెల్తుర్లపల్లి కొండాపురం మధ్యలో ఉన్న మోరంచవాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి ఒక్కసారిగా మోరంచ ఉప్పొంగడంతో బుధవారం నుండి రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు 15 గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి దూరమయ్యారు.

మేడిగడ్డకు భారీ వరద..

85 గేట్లు ఎత్తివేత.. 49,500 క్యూసెక్కుల నీటి విడుదల



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ వద్ద బుధవారం వరద ప్రవాహం పెరుగుతోంది. ఎగువన తెలంగాణ, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత గోదావరి నుండి వరద వచ్చి చేరుతోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మేడిగడ్డ బ్యారేజ్‌కి వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది దీంతో బ్యారేజీకి 49500 క్యూసెక్కుల మేర వరద రాగా జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచన మేరకు అన్ని గేట్లను ఎత్తి ఉంచారు. దీంతో అదేస్థాయిలో వరదను దిగువకు వదులుతున్నారు. వరద రావడంతో తాత్కాలిక పనుల కోసం తెచ్చిన యంత్రాలు, సామగ్రిని తరలించారు. ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

ఘనంగా పెద్దమ్మ తల్లీకి బోనాలు..



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాలను ముదిరాజ్ కులస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏకాదశి పండుగ రోజు పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈసందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాల మధ్య పురవీధులగుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ముదిరాజ్ నాయకులు, మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ముదిరాజ్ కుల పెద్దలు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మొహర్రం ధర్మ పరిరక్షణకు, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని మండల ప్రజలు బుధవారం పీరీలు ఊరేగింపు చేశారు. ఎన్నో శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్య పరిరక్షణ, మానవ హక్కుల సాధనకై దైవ ప్రవక్త మహమ్మద్ మనవలైన ఇమామ్ హసన్, ఇమామ్ హుసైన్‌లు చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. మొహర్రం సందర్భంగా హిందూ-ముస్లింలు కలిసి జరుపుకునే పీర్ల పండుగ శతాబ్దాలుగా తెలంగాణలో నెలకొన్న హిందూ-ముస్లింల ఐక్యతను చాటుతుందని, మొహర్రం మాసంతో ఆరంభమయ్యే ఇస్లాం నూతన సంవత్సరంలో ప్రజలకు అంతా మంచి జరగాలని కోరారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

కాళేశ్వరంలో భక్తుల ప్రత్యేక పూజలు..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో బుధవారం తొలి ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా గోదావరి నదిలో త్రివేణి సంగమంలో పుణ్య స్థానాలు ఆచరించి కాళేశ్వరం దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో తొలి ఏకాదశి సందర్భంగా తెలంగాణ మహారాష్ట్ర చత్తీస్‌గడ్ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయాన్నే గోదావరి త్రివేణి సంగమంలో తొలి ఏకాదశి స్నానాలు ఆచరించి, గోదావరి నది లో దీపాలు వదిలారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అనుబంధ దేవాలయమైన శుభానందాదేవి ఆలయంలో కుంకుమార్చనలు చేశారు. అదేవిధంగా బెగుళూరు కుదురుపల్లి, అంబటిపెల్లి అన్నారం బ్యారేజ్ వద్ద భక్తులు తొలి ఏకాదశి రోజున పుణ్యస్నానాలచరించి అక్కడ వెలిసిన దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



రాష్ట్ర ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఐటీ పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఏడాది పొడవునా తెలంగాణ ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపే పండుగలకు తొలి ఏకాదశి ఆది పండగ అని అన్నారు. తొలి ఏకాదశి నాడు లోక రక్షకుడైన శ్రీమహా విష్ణువును పూజించడం, శ్రీ మహా విష్ణువును ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక పూజలు, నోములు నోయడం ద్వారా ఆ నారాయణుడి కృకటాక్షాలు లభిస్తాయని భక్తుల విశ్వాసం.ఇంతటి పవిత్రమైన తొలి ఏకాదశి రోజున రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా మంథని నియోజక వర్గ ప్రజలకు శుభాకాంక్షలని, తొలి ఏకాదశి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలతో, సకల శుభాలు కలగాలని మంత్రి శ్రీధర్‌బాబు ప్రార్థించారు.

గుడిసెవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

గుడిసె వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎర్ర చెరువులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల క్రితం పేదలు గుడిసెలు వేసుకున్న విషయం తెలిసిందే. ఇక్కడ నివాసం ఉంటున్న గుడిసెవాసులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి కోరడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ.రెండు లక్షల నిధులతో గుడిసె వాసులకు మంచినీటి సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బోరు మోటర్‌ను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సీపీఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ..నిలువ నీడలేని పేదలకు ఇంటి పట్టాలివ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, రోడ్ల సౌకర్యం, కరెంటు సౌకర్యం, ఇంటి నెంబర్లు ఇప్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అడిగిన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కాగా తమకు అండదండగా నిలిచిన ఎమ్మెల్యేకు సీపీఐఎం జిల్లా కమిటీ తో పాటు గుడిసె వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు దేవాన్, స్థానిక ప్రజాప్రతినిధులు, శిరప అనిల్, పిల్లలమర్రి శారదనారాయణ, ముంజం రవీందర్, రజనీకాంత్, రాజిరెడ్డి తో పాటు సీపీఐఎం నాయకులు వెలిశెట్టి రాజయ్య, గడప శేఖర్, ఆకుదారి రమేష్, మేకల మహేందర్, విజయలక్ష్మీ, రజిని, రోజా, రజిత, నూనేటి నరేష్, రాజేందర్, సీహెచ్.రవికుమార్, కె.రవికుమార్, గట్టు శంకర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం...

చెరువు ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగు

రూ.కోటి, 70 లక్షలతో ఊర చెరువు మరమ్మత్తులు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని ధర్మరావుపేట ఊర చెరువు మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని, చెరువు ఆయకట్టు రైతులందరికీ పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఊర చెరువు పనులు పూర్తికాగా ఆ పనులను ప్రారంభించారు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బురదలో టాక్టర్ ఎక్కి పనుల వద్దకు వెళ్లి పనులను ప్రారంభించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల ఊర చెరువుకు పలుచోట్ల గండ్లు పడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని పంటలు కూడా పండని పరిస్థితిలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రూ. కోటి 70 లక్షలతో మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందన్నారు. గండ్ల పూడ్చివేతతో పాటు గైడ్ వాల్ నిర్మాణం నూతనంగా ఏర్పాటు చేసిన కట్టలకు రాళ్లతో తెట్టెను ఏర్పాటు చేయడంతో పాటు మత్తడి కి కూడా మరమ్మతులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈవ్యవసాయ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని పూర్తిస్థాయి ఆయకట్టు సాగవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈకార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర్లు, డిఈఈ బసవ ప్రసాద్‌గౌడ్, ఏఈ సమ్మారావు సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ అశోక్, మాజీ కోఆప్షన్ చోటే మియా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, ఉపాధ్యక్షులు కొడారి బాబు, నగరంపల్లి మాజీ సర్పంచ్ ఆలూరి కుమారస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తొట్ల కుమార్, నాయకులు తాళ్లపల్లి భాస్కరరావు సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌లు ఫోటో గ్రాఫర్లకు నూతన టెక్నాలజీని అందించడంలో తోడ్పడుతాయి: డీఎస్పీ



ఫొటోట్రేడ్ ఎక్స్పో పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఫోటో టెక్ ఆధ్వర్యంలో జులై 26, 27, 28 తేదీలలో హైదారాబాద్ ఎల్‌బీ నగర్‌లోని కేటీఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను బుధవారం భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ ఫోటో ఎగ్జిబిషన్‌లు ఫోటో గ్రాఫర్లకు నూతన టెక్నాలజీని అందించడంలో తోడ్పడతాయన్నారు, అలాగే రాష్ట్ర సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న కుటుంబ భరోసా పథకం గురించి తెలుసుకొని ఇది ఎంతో అద్భుతమైన కార్యక్రమమని కొనియాడారు. జయశంకర్ జిల్లా అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ హైదారాబాద్ లో జరుగు ఫోటో ట్రేడ్ ఎక్స్పో కు జిల్లా నుండి అధిక సంఖ్యలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మిత్రులు పాల్గొని టెక్నాలజీ పరంగా వస్తున్న మార్పులను తెలుసుకొని ఎక్స్పోను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోపరాజు రాజు, మండల అధ్యక్షులు మాదాసి సతీష్, ప్రధాన కార్యదర్శి కార్యురి సతీష్, పాషా, తోట శ్రీనివాస్, రడపాక రమేష్, కొండు మల్లేష్, పూర్ణచందర్, బోయిన ప్రసాద్, సోనాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ సొసైటీని రద్దు చేయాలి

అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి


నవతెలంగాణ-గణపురం

శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ సొసైటీని సింగరేణి అధికారులు రద్దు చేయాలని ఆసంఘం ఉపాధ్యక్షులు అంబటి శ్రీను, జాయింట్ సెక్రెటరీ గడ్డం సమ్మయ్య(జయపాల్), ట్రెజరర్. కుక్కమూడి కుమారస్వామి. ఎగ్జిక్యూటివ్ మెంబర్ వడ్డకొండ నాగరాజులు తెలిపారు. బుధవారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ సింగరేణి ఓసిత్రీలో భూముల కోల్పోయిన బసవరాజుపల్లి, నగరంపల్లి, పరుశురాంపల్లి,పెద్దాపురం, గుర్రంపేట గ్రామాలకు చెందిన 27 మంది శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ సొసైటీని 2021 లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు ఇందులో ఏడుగురితో ఒక కమిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు అధ్యక్షులుగా మిట్టపల్లి భద్రయ్య, ఉపాధ్యక్షులుగా అంబటి శ్రీను, జనరల్ సెక్రటరీగా కొడారి ఓదెల, . జయంత్ సెక్రటరీగా గుండ్ల సమ్మయ్య (జయపాల్), ట్రెజరర్‌గా కుక్కముడి కుమారస్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వడ్డకొండ నాగరాజు, మిట్టపల్లి సులోచనలను ఎన్నుకున్నారు కమిటీ ఎన్నుకొని రిజిస్ట్రేషన్ కాగానే సింగరేణి రామప్ప కాలనీలో పనులు చేసేందుకు రూ.కోటి టెండర్ స్వీపింగ్ చేసేందుకు వచ్చిందన్నారు. దీంతో భద్రయ్య కమిటీకి తెలియకుండా 24 మందిని ఒక్కొక్కరి వద్ద రూ.లక్ష తీసుకొని స్వీపింగ్ వర్కర్లుగా నియమించాడు. అనంతరం ఈపనులను కమిటీకి తెలియకుండానే చేపించుకుంటున్నాడు. ఈక్రమంలో పనులు పెరగడంతో 24 మందికి 43 మందిని నియమించాడు. ప్రతి ఒక్కరి వద్ద రూ.లక్ష తీసుకొని పనుల్లోకి తీసుకు ంటున్నట్లు వారు ఆరోపించారు. ఈపనుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇవ్వవలసి ఉండగా భూములు కోల్పోని వారికి ఉద్యోగం ఇచ్చినట్లు వారు తెలిపారు. దీనిపై నలుగురం నిలదీయగా మమ్ములను కమిటీ నుండి తీసేసినట్లు ప్రచారం చేస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో కమిటీ సభ్యులం సమాచార హక్కు చట్టం ద్వారా రికార్డులు తీసుకోగా తమ సంతకాలు ఫోర్జరీ చేసినట్లు గుర్తిం చామన్నారు. అంతేకాక ఈపనులు ఎవరు చేసినా ఆ ఉద్యోగి పేరు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. కాని భద్రయ్య రిజిస్ట్రేషన్ చేయకుండానే ఉద్యోగాల్లోకి తీసు కున్నాడని వారు ఆరోపించారు. ఈవిషయంగా భూపాలపల్లి ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. ఎస్పీ గణపురం ఎస్సైకి విచారణ జరపాలని ఆదేశాలు జారీ చేసి నట్లు తెలిపారు. ఫోర్జరీ సంతకాలతో కమిటీని ఇబ్బందులు పెడుతున్నట్లు రిజి స్ట్రేషన్ ఆఫీసులో ఫిర్యాదు చేశామన్నారు. ఆకమిటీలో మేము ఉన్నామని మ మ్ములను అధ్యక్షుడు భద్రయ్య తీసి వేయలేదని ఫోర్జరీ చేసిన భద్రయ్యపై వెంకటాపురం, గణపురం పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అంతేకాక సింగరేణి అధికారులు స్పందించి దీనిపై క్షుణ్ణంగా విచారణ జరిపి శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్‌ను రద్దు చేయాలని, భద్రయ్యపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రుణమాఫీతో రైతులు సంబరాలు చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామినేని రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రైతు రుణమాఫీ చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని రైతులంతా సంబరాలు జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామినేని రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని గొర్లవీడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15వ తేదీ వరకు రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులందరూ ఆయా రైతు వేదికల్లో సంబరాలు జరుపుకోవాలని రవీందర్ కోరారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో సమన్వయమై కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపత్, తదితరులు ఉన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ టీం సభ్యులు

నవతెలంగాణ- మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరుపు లేని వర్షం ఈదురు గాలుల వల్ల మహదేవపూర్ మండలం అన్నారం గ్రామం కు వెళ్లే రోడ్డు మధ్యలో పెద్ద చెట్టు ఒకటి రోడ్డుకు ఇరువైపులా విరిగి పడడంతో ఎవ్వరు కూడా పట్టించుకోక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని కొందరు వ్యక్తులు జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి విషయం తెలుపగా వెంటనే స్పందించిన జయశంకర్ ఫౌండేషన్ టీం సభ్యులు బుధవారం సాయంత్రం రోడ్డుపై అడ్డంగా పడిన చెట్టును చిన్న చిన్న ముక్కలుగా నరికి రోడ్డుపై ఉన్న భారీ వృక్షాన్ని పక్కకు తొలగించి మానవత్వాన్ని చాటుకున్నారు.



బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్ మొండయ్య

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ఇప్ప మొండయ్య బుధవారం పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా చైర్మన్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరంచైర్మన్ మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు అందాల్సిన పంట రుణాలు, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు సకాలంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాకర్ బోల్తా..

పలువురికి స్వల్ప గాయాలు

నవతెలంగాణ-మల్హర్ రావు



తొలి ఏకాదశి పండుగ పురస్కరించుకుని బుధవారం కాటారం మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన 20 మంది గ్రామపరిధిలో ఉన్న గోదావరి స్నానాన్ని ఆచరించి తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్ బురదలో కూరుకపోయి బోల్తా పడింది. పెద్ద ప్రమాదం తప్పి ముగ్గురికి స్వల్ప గాయలైనట్లుగా గ్రామస్తులు తెలిపారు. పంచాయతీ అధికారులు దామెర కుంట నుంచి గోదావరి వరకు ఉన్న రోడ్డును తూతుమంత్రంగా మట్టి పోసి చేతులు దులుపుకోవడంతో మంగళవారం కురిసిన వర్షానికి ఆమట్టి కొట్టుకపోయి ఈప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ప్రమాదంపై పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇచ్చినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు పట్టించుకొని గ్రామం నుంచి గోదావరి వరకు సీసీరోడ్డు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రతి సంవత్సరం జూన్ నెలలో తెలంగాణ వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురిసేవి. కాని ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేవు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ నెల 19 వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపినట్లుగానే గత మూడు రోజులుగా రాష్ట్రంలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. ఇంకో రెండు మూడు రోజులు వరకు భూపాలపల్లి లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. కావున ప్రజలందరూ ఇళ్లకే పరిమితమై ఉండాలని, ఇంటి చుట్టూ నీరు చేరితే సురక్షితమైన ప్రదేశానికి వెళ్లాలని, అవసరమైతే తప్ప బయటకి రావద్దని, సాధారణ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, మీ గ్రామంలోని ఏదైనా చెరువు పొంగిన లేదా ఏ చెట్టు అయిన కూలిపోయిన, ఏదైనా కరెంటు స్తంభం విరిగిపడిన వెంటనే ఆయా శాఖకి, పోలీసు వారికి తెలపాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని మహాదేవపూర్ ఎస్సై కె.పవన్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కోట గుళ్ళ లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఘనంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి స్వామివారికి రుద్రాభిషేకం, గణపతి, నందీశ్వర పూజ అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తొలి ఏకాదశి పర్వదినం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు..

నేటి నుండి రూ.లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

గురువారం(నేటి నుండి) మధ్యాహ్నం 3 మధ్యాహ్నం గంటలకు మహదేవ్‌పూర్ సూరారం కాళేశ్వరం రైతువేదిక లో ముఖ్య మంత్రిచే నేరుగా రుణమాఫీ లాంఛనంగా ప్రారంభం కానుంది. ఈసందర్భంగా లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి

ఎం.ప్రభావతి, మహాదేవపూర్ సూరారం కాళేశ్వరం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ధర్మేంద్ర, రచన, సంధ్యారాణిలు కోరారు. రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించవచ్చుని, వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు. ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ప్రజాప్రతినిధులు ఈసంబరాల్లో పాల్గొంటారు. కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం జులై 18, 2024 www.navatelangana.com

హామీల అమలు కట్టుబడిన ప్రభుత్వం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తుందని రేపు సాయంత్రం లోపు లక్ష రూపాయలు మాఫీ ఆగస్టు 15 వరకు మరో లక్ష రూపాయల మాఫీ చేయనున్నట్లు కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరు ప్రతాపరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరిగిందని కెసిఆర్ దుష్ట పాలన నుండి విముక్తి చేసి రైతును రాజును చేయాలని రైతు పక్షపాతిగా నిరంతరం రైతుల శ్రేయస్సు కోరే కాంగ్రెస్ పార్టీ గడిచిన 10 సంవత్సరాలు రైతుల కష్టాలను అర్థం చేసుకొని వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ ప్రకటించి అన్న మాట తప్పకుండా ఆర్థికపరమైన వ్యక్తులు ఇబ్బందులు ఎన్ని ఉన్నా రైతు కలలో ఆనందం చూడాలని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని అవలంబిస్తూ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే దాదాపు 32,000 రైతు సంక్షేమం కోసం రైతుల అప్పులపాలు చేయాలని రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించిన అన్ని అన్నారు. అందులో భాగంగా నిన్న అన్ని జిల్లాల ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహించి 7వేల కోట్ల రూపాయల విడుదల చేసి ప్రతి రైతు రుణగ్రస్తుల అకౌంట్లో ?1,00,000 జమ చేసేవారు గుండెల్లో పైభారాణిదించిన గొప్పదనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంగా ఉంటేనే దేశం అభివద్ధి సాధిస్తుంది ప్రగతికి సోపానాలు పడతాయని ఆకాంక్షించి విధంగా ఆచరణ సాధ్యం చేయడంలో ముందుండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు సిద్దిపేట శాసనసభలు మాజీ మంత్రి హరీష్ రావు తన రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు కదా ప్రభుత్వాలు రైతులను మోసం చేసింది అన్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా మొహరం

నవతెలంగాణ-లింగాలఘనపురం



త్యాగానికి, మతసామరస్యానికి, కుల,మత భేదాలు లేకుండా ప్రతీకగా నిలిచే పండుగమొహర్రం పీర్ల పండుగ ముస్లింల పండుగ అయినప్పటికీ హిందువులు ఎంతో భక్తి శ్రద్ధలతో మంగళవారం మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త మనుమడు ఇమామ్ తో పాటు వారి అనుచరుల వీరమరణాన్ని స్మరిస్తూ పీర్లను ప్రతిష్ఠించి గ్రామం మొత్తం ఊరేగిస్తూ స్మరించే పండుగే మొహర్రం. ముస్లింలు, హిందువులు సాంప్రదాయ భక్తి శ్రద్ధలతో పీర్లలకు పూజలు చేసి మొక్కులు సమర్పించారు.

కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా సతీష్

నవతెలంగాణ-పాలకుర్తి



కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా కూస సతీష్ ను ఎన్నుకున్నారని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుమార్‌గౌడ్, జిల్లా కార్యదర్శి తోటకూర గట్టయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో కాబట్టి అసోసియేషన్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా పూజారి దీపక్ ఎడవెల్లి సోమేశ్వర్ కార్యదర్శిగా ఓరుగంటి సురేష్, సహాయ కార్యదర్శిగా గుండు హరీష్, కొమురెల్లి కోశాధికారిగా రానా ప్రతాప్ లతోపాటు కమిటీ సభ్యులుగా హరీష్ నాగరాజు అఖిల్‌లను ఎన్నుకున్నారని గట్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని కబడ్డీ క్రీడాకారులను ఐక్యం చేసి వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడాకారుల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ క్రీడలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. క్రీడాకారులకు మండల కేంద్రంలో స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఉప్పలయ్య , కూటికంటి శ్రీనివాస్, సోంమల్లు, యాదగిరి కొడిశాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



కొన్నె గ్రామానికి చెందిన బండారి అజయ్ అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ రూ.5వేల ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తి సిద్ధిరాములు, మాజీ సర్పంచ్ వేముల వెంకట్, తాటికొండ నర్సింహాచారీ, పిట్టల ఇస్తారీ, కొంక కనకరాజు, యూత్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, పిట్టల బిక్షపతి, బద్రి, రమేష్ రెడ్డి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, మండ లంలోని అన్ని గ్రామాలకు పాటు, శ్రీపశుపతినాథ్ స్వామి దేవాలయం వల్లభాపురంలో ఉదయం 6 గంటల నుండి గణపతి పూజ స్వామివారికి, పంచామృత సహిత రుద్రాభిషేకాలు, అర్చన కార్యక్రమాలు, అష్టోత్తర బిల్వార్చన, సహస్ర నామార్చన, కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించినట్లు ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజిభావన ఋషి, అనంతరాము లు, కపివర్ధన్, మహేందర్, కిషోర్,విష్ణుమూర్తి, రాజేష్, స్వామి, భక్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగ ఉద్యమ కళాకారుల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం కళాకారుల ఆటపాటతో గోసి గొంగడేసుకుని డప్పు సంకనేసుకుని గళం విప్పి గర్జించి తమ పాటలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే నిరుద్యోగ ఉద్యమ కళాకారులందరూ కలిసి బుధవారం కమిటీని వరంగల్ బస్టాండ్ సమీపంలోని బాపూజీహాల్‌లో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం సుధాకర్, గౌరవాధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ పాలాటి రాజు దమ్మన్నపేట, జిల్లా కార్యదర్శి బిరు సురేందర్, ప్రచార కార్యదర్శి గడ్డం హరిబాబు హాజరయ్యారు. వరంగల్ జిల్లా అధ్యక్షులుగా పాలాటి రమేష్ (దమ్మన్నపేట), ఉపాధ్యక్షులు భాస్కూరి రాజు, ప్రధాన కార్యదర్శి రాపర్తి యాకూబ్, కోశాధికారి గుండెకారి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద రాజేందర్, మైదం సుహాసిని, చిన్నపెల్లి ప్రభాకర్, గడ్డం చిరంజీవి, సహాయ కార్యదర్శిలు వరపట్ల రాజు, రవి, గడ్డం కుమారస్వామి, సుధమల్ల అశోక్, యాడ చంద్రకళ, వల్లందాస్ రంగన్న, తాటికాయల మహేందర్, గుడికందుల క్రాంతి ఎన్నికయ్యారు.

త్యాగానికి ప్రతీక మొహరం పండగ

నవతెలంగాణ-గోవిందరావుపేట

త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం పండగ వేడుకలను మండలంలో హిందూ ముస్లిం సోదరులు ఎంతో ఆడంబరంగా జరుపుకున్నారు. పీరీల పండుగ చివరి రోజు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో వీధులలో పీరీలను ఊరేగించారు. అ సై దులా అంటూ నినాదాలు చేస్తూ వీధుల వెంట ఇండ్ల ముందుకు రాగానే మహిళలు అపూర్వ స్వాగతం పలికి దస్తీలు కట్టారు. కొందరు చాదర్లు మరికొందరు పూల దండలను పీరిలకు అలంకరించారు. చివరగా ఊరి పెద్దలు ముజేవార్ అందరూ పీరిలను స్థానానికి తీసుకువెళ్లారు. అందరూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మొహర్రం అందరి పండుగగా భావిస్తామని హిందువులమే ఎక్కువగా ఆరాధిస్తామని తెలిపారు.

పార్టీ మార్పు దుష్ప్రచారాన్ని కార్యకర్తలు నమ్మవద్దు : ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



నాపై వస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మకూడదని, పార్టీ మారేదే లేదు బీఆర్ఎస్‌ను వీడేది లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని బమ్మెరకు చెందిన మంద ఎల్లయ్య గుండెపోటుతో మృతి చెందడంతో బుధవారం ఎర్రబెల్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను పార్టీ మారుతున్నానని, కాంగ్రెస్, బీజేపీపార్టీలోకి వెళుతున్నానని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లనాగిరెడ్డి, మాజీ జడ్పిటిసి పుష్కురి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి దొంతమల్ల గణేష్, నాయకులు లాకావత్ వెంకట్, లాకావత్ నాగరాజు, గర్వందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

- ఆగస్టు 15 వరకు రూ.2 లక్షల రుణమాఫీ
- రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయం
- మూడు విడతల్లో రుణమాఫీకి ప్రణాళిక
- పాలకుర్తిలో మొదటి విడతలో 14,512 రైతులకు లబ్ది



నవతెలంగాణ-పాలకుర్తి

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందనడానికి రైతు రుణమాఫీ నిదర్శనమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలు చేస్తున్న లక్ష రుణమాఫీలో పాలకుర్తి నియోజకవర్గంలో 22693 మంది రైతులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి మండలంలో 3915 మంది రైతులు, కొడకండ్ల మండలంలో 909మంది రైతులు, దేవరుప్పుల మండలంలో 3249 మంది రైతులు, తొర్రూరు మండలంలో 2238 మంది, పెద్ద వంగర మండలంలో 1293 మంది, రాయపర్తి మండలంలో 2909 మంది రైతులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈనెల చివరి నాటికి రూ.1.50లక్షల రుణం పొందిన రైతులకు, ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రుణాలు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. రైతు సంక్షేమం మే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని తెలిపారు.రుణమాఫీలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రుణమాఫీ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మొదటి విడత రూ.1లక్ష రుణమాఫీ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనే విధంగా ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. 2020 మే 6న వరంగల్‌లో రాహుల్ గాంధీ సమక్షంలో ప్రకటించిన రైతు డిక్లరేషన్ లో భాగంగా రూ.2లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమా ఫీపేరుతో రైతులను మోసం చేసిందని విమర్శించారు.

వైభవంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న చిల్పూర్ మండలం శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీ ప్రసన్న, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

లింగాలఘణపురం : మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో నవాబుపేటలో కొలువైన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని బుధవారం భక్తుల సందడితో కిటకిటలాడాయి. మం డల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో శివ, వేణుగోపాస్వామి, హనుమాన్, కనకదుర్గమ్మ ఆలయ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు.

అశ్వరావుపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జనగామ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి ఉన్నత పాఠశాలలో 2008-09 విద్యాసంవత్సరంలో 10వ తరగతి విద్యన భ్యసించిన విద్యార్థులు బుధవారం పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా దాదాపు ఆనాటి 40మంది విద్యార్థులు ఒకచోట చేరి, తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకొని ఆనందించారు. తమకు విద్యను అందించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ మానవ జీవితంలో బాల్యం అనేది ఒక మరుపురాని అనిర్వచనీయ అమూల్య ఘట్టమన్నారు. చిన్నతనంలో జరిగిన ప్రతి సంఘటన, పొందిన అనుభూతి జీవితాంతం గుర్తుండిపోతుందని అన్నారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాల ద్వారా ఒకరి పట్ల ఒకరికి గౌరవం, స్నేహభావం, ప్రేమాప్యాయత, బంధుత్వం పరిఢవిల్లి, సమైక్యత పెంపొందుతుందని సోషల్ టీచర్ అలెగ్జాండర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సిహెచ్. అంబేద్కర్, బి.శ్యాంసుందర్, ఉమామహేశ్వర్ రెడ్డి, రాజయ్య, సుద్దాల యాదగిరి హాజరు కాగా విద్యార్థులు ప్యారాల అనీల్, పరశురాములు, రంజిత్ కుమార్ గౌడ్, హరి, బీమగోని శివగౌడ్, ప్రశాంత్, తిరుపతి, రాజు, రాజశేఖర్ గౌడ్, సంపత్, కమలాకర్,కిషన్, రోహిత్, ప్రసాద్, దీపిక, సునిత, అనూష, మౌనికా రెడ్డి, శిరీష,సంధ్య, పల్లవి, అనిత తదితరు లు పాల్గొన్నారు.

రైతు కుటుంబాల్లో సంతోషాన్ని నింపిన రేవంత్‌రెడ్డి





నవతెలంగాణ-ములుగు

రైతు కుటుంబాల్లో సంతోసాన్ని నిపిన ఇందిరమ్మ రాజ్యమని,రైతు కలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాకారం చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్‌కుమార్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతు పంట రుణమాఫీ డబ్బులు నే డు రైతు ఖాతాల్లో జమ చేస్తున్న శుభ సందర్భంగా ములుగు మండల కేంద్రంలో రైతులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం, సంబరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో...

పంట రుణమాఫీ డబ్బులు నేడు (గురువారం) రైతు ఖాతాల్లో జమ చేస్తున్న శుభ సందర్భంగా ప్రతి మండల కేంద్రంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకోవాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల పంట రుణమాఫీ డబ్బులు రైతు ఖాతాల్లో జమ చేస్తున్న ప్రతి మండల కేంద్రంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకోవాలని, మిఠాయిలు పంచుతూ రైతుల ఆనందాలను పంచుకోవాలని సూచించారు.

మంగపేట : ఎన్నికలవేళ సమయంలో ప్రకటించిన రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్న రైతు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి రుణపడి వుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిమగ్నమైన కాంగ్రెస్ ప్రభుత్వం కొంత ఆలస్యమైనా నేటి నుండి లక్ష రూపాయలను అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించించడం హర్ష నియమన్నారు. ఆగస్టు 15వ తేదిలోపు మిగతా లక్ష రూపాయలను కూడా రైతుల ఖాతాల్లో జమ చేసి రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు.

ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించాలి

యూటీఎఫ్ రాష్ట్ర స్టడీ సర్కిల్ సభ్యులు మంగు జయప్రకాశ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మిగిలిపోయిన ఖాళీలలో ఎస్జీటీలకు పదోన్నతులు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర స్టడీ సర్కిల్ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని అన్నారు. మిగిలిన లెఫ్ట్ ఓవర్ ఖాళీలను అర్హులైన మూడో కేటగిరీ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చి భర్తీ చేయాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల కరువుభత్యాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో 9 సంవత్సరాలుగా పెండింగ్ లోని ఉపాధ్యాయ పదోన్నతులు నిర్వహించడం, 6 సంవత్సరాలుగా పెండింగ్ లోని బదిలీలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు తాళ్లపల్లి నీలకంఠం, పిట్టల మహేందర్, చిక్కుడు శ్రీనివాస్, వంచ చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాలు



నవతెలంగాణ-జనగామ

తొలి ఏకాదశి పురస్కరించమని బీరప్పకు బోనాలు చెల్లించారు. బుధవారం జనగామ పట్టణంలో కురుమ సంఘం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తొలి ఏకాదశిని పునస్కరించుకొని బీరప్ప కామరాతి అక్క మహంకాళి దేవుళ్ళకు బోనాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. మహిళలు నెత్తిన బోనాల ఎత్తుకొని శివశక్తులతో ముందుకు సాగారు. ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి మాసంలో నిర్వహించే బోనాల పండుగ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఘనంగా మొహరం వేడుకలు



నవతెలంగాణ-పాలకుర్తి

హిందూ ముస్లింలకు ప్రత్యేకగా నిలిచిన మొహరం వేడుకలు బుధవారం మండలంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మొహరం వేడుకలు పాలకుర్తిలో హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతిబింబంగా నిలిచాయి. మోహరం వేడుకలను పురస్కరించుకొని పాలకుర్తి గ్రామానికి చెందిన బండి కొండయ్య గత 40 ఏళ్లుగా సూర్పనాక వేషధారణ తో ప్రజలను ఆకట్టు కుంటున్నారు. పాలకుర్తిలో డప్పు చప్పుళ్లతో పురవీధుల ద్వారా ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. సూర్పనఖ వేషధారణతో పాటు పలువురు వివిధ వేషధారణలతో పాల్గొనడం ఆకట్టుకున్నాయి.

స్టేషన్‌ఘన్‌పూర్ : కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో మహ్మద్ ప్రవక్త మనుమడు ఇమాం హుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ ఏటా మొహర్రం వేడుకలు నిర్వహించడం సంప్రదాయం. ఈ క్రమంలో బుధవారం మండలంలోని పామునూర్‌లో పీరీల ఊరేగింపు మతాలకతీతంగా జరుపుకున్నారు.

ఎస్సీలు సాగు చేసుకునే భూములకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్సీలు సాగు చేసుకునే ప్రభుత్వ భూములకు పట్టాలు పంపిణీ చేసి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను పూర్తిస్థాయిలో వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా కనకయ్య, దండేపల్లి సైదులు, మాసాని యాకూబ్, జిల్లా రవి తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు చెప్పారన్నారు. గత ప్రభుత్వంలో కూడా ఎస్సీలకు ఇలానే తీరని అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వ హయాంలోనైనా భూములు దున్నుకుంటున్న ఎస్సీలకు ప్రభుత్వ పథకాలు పొందే అర్హత కల్పించాలని కోరారు.ఈ సమస్య పై స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి మాపై ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వానికి మంచి మెసేజ్ ఇచ్చి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించి పీఆర్సీ ప్రకటించాలి

నవతెలంగాణ-ములుగు

పెండింగ్‌లో ఉన్న 5డీఏలను వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్ బుధవారం ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు 5డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, కానీ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్న ఒక్క డీఏ కూడా ప్రకటించకపోవడం చాలా విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలన్నారు.

లక్షలు వెచ్చించి నిర్మించారు... నిర్లక్ష్యంగా వదిలేశారు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని తొర్రూరు గ్రామంలో గత పదేళ్ల క్రితం రా ష్ట ప్రభుత్వ ప్రత్యేక నిధుల నుం డి దాదాపు రూ.50 లక్షలతో పాఠశాల భవనాన్ని నిర్మించారు. గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యం కొ రకు నిర్మించిన భవనం నేటికీ నిరుపయోగంగానే ఉంది. భవనం నిరుపయోగంగా ఉండడం వల్ల చుట్టూ ముళ్ళ కంప మొలచి చెట్లు, తుప్పలతో కూడి ఉన్నది. అప్పటి ప్రభుత్వం ఏ ఉద్దేశంతో భవనము నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందో నేటికీ ఆ లక్ష్యం నెరవేరలేదు. గ్రామ ప్రజలు మాత్రం అట్టి స్కూల్లో పోవుటకు పిల్లలకు రోడ్డు సౌకర్యం సరిగా లేదని అంటున్నారు. పాఠశాల భవనం కట్టుడు వరకే గాని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించలేదు. సరి యైన మంచినీటి సౌకర్యం కూడా లేదని గ్రామ ప్రజలు అంటున్నారు.

పిల్లల సంఖ్య తగ్గడం వల్లనే : నాయిని మల్లారెడ్డి, మాజీ సర్పంచ్

పాఠశాలలో పిల్లల సంఖ్య తగ్గడం వల్ల ప్రస్తుతం ఉన్న పాఠశాలలోనే సర్దుబాటు అవుతున్నారు. బిల్డింగ్ కట్టి దాదాపు పదేళ్ళ అవుతుంది. హై స్కూల్ పిల్లల కొరకు ఉద్దేశించే బిల్డిం గు నిర్మాణము జరిగింది. జీపీ, మిషన్ భగీరథనిధులతో పాఠశాల బిల్డింగుల్లో కరెంటు, నీటి సౌకర్యం ఏర్పా టు చేశాం.

రెసిడెన్షియల్ కొరకు వాడాలి : పులి గణేష్ , బీసీ సంఘం



రోడ్డు సౌకర్యం మెరుగుపరచాలి, పిల్లల విద్యా సౌకర్యం కొరకై రెసిడెన్షియల్ పాఠశాల కొరకు బిల్డింగును ఉపయోగించాలి. 2009-10 లో తొర్రూరు ఉన్నత పాఠశాల గా అప్ గ్రేడ్ చేశారు. ప్రస్తుతము పాఠశాలలో 130 మంది విద్యార్థుల వరకు ఉన్నారు. ప్రస్తుతము ఉన్న విద్యార్థులకు ఇప్పుడున్న బిల్డింగు సరిపోతుంది.

సెక్యూరిటీ లేదు : పసులాది యాకస్వామి, తొర్రూరు గ్రామవాసి



ప్రస్తుతము ఉన్న రోడ్డు విస్తరించి మెరుగుపరచాలి. నూతన పాఠశాల బిల్డింగు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి సెక్యూరిటీ కల్పించాలి.

కామ్రేడ్ జగన్నాథం ఆశయ సాధనకై ఉద్యమించాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్...

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



కామ్రేడ్ పెరమండ్ల జగన్నాథం ఆశయ సాధనకై ఉద్య మించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. బుధవారం తొర్రూర్ మండలం గుర్తూరు గ్రామంలో మానుకోట సీపీఐ (ఎం) పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పెరమాండ్ల జగన్నాథం 43వ వర్థంతిని సీపీఐ(ఎం) పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి స్తూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా మానుకోట తాలూకాలో సీపీఐ(ఎం) పార్టీ ఉద్యమం నిర్మాణంలో కీలకపాత్ర వహించిన నేత కామ్రేడ్ పెరమండ్ల జగన్నాథం అని అన్నారు. . పేద బలహీన వర్గాల ప్రజలను అందరిని ఐక్యం చేసి భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నడపడంలో అగ్ర గన్యుడని,. జగన్నాథం మరణించినా ఎల్లపుడూ వారి ఆశయ సాధనకు సీపీఐ(ఎం) పార్టీ ముందుంటుందని, వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతామని వారి సందర్భంగా గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ తొరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, నెల్లికుదురు మండల కార్యదర్శి పెరమాండ్ల తిలక్ బాబు, గ్రామ కార్యదర్శి గుద్దేటి సాయి మల్లు, మార్గ సాంబయ్య, బోర స్వామి, జితేందర్, ఉమ గాని యాకయ్య, బొల్లం మమత, మార్క సుధాకర్, సోమయ్య, సత్యం, శ్రీను, తిమ్మిడి రవి, కొత్త వెంకటరెడ్డి, ధరావత్ యాకన్న సారయ్య, రజినీకాంత్, వారి కుటుంబ సభ్యులు పెరమండ్ల మధుబాబు, లెనిన్ బాబు, స్నేహలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాథం ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బాణాలయాకయ్య సీనియర్ నాయకుడు బాబు గౌడ్ అన్నారు మండలంలోని మేనల గ్రామంలో కామ్రేడ్ కీ.శే నిర్మల జగన్నాథం 43వ వర్ధంతిని ఘనంగా బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్నాథం తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడి కూలీల రైతుల పట్ల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. ఎంతోమంది భూస్వాములను వ్యతిరేకించి భూమి మీద పంచే కార్యక్రమంలో పాల్గొని పేదలకు న్యాయం జరిగే విధంగా ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమించిన నాయకుడు అని అన్నారు అలాంటి గొప్ప వ్యక్తి వర్ధంతి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య, రామరాజు, సమ్మయ్య, తోట నరసయ్య, బత్తిని వెంకన్న, తోట శ్రీనివాస్, పెరుమాండ్ల వెంకన్నలు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి రాక

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:



నేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగే కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి పాల్గొంటారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు కానున్నారని పేర్కొన్నారు. అధికారులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

సామాజిక ఉద్యమకారుడు గుగులోత్ కిషన్ నాయక్‌కు సన్మానం



నవతెలంగాణ-మహబూబాబాద్

దళిత గిరిజన ప్రభుత్వ ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాడిన సామాజిక ఉద్యమకారుడు గుగులోతు కిషన్ నాయక్ అని ఆదివాసి టీచర్స్ రాష్ట్ర కార్యదర్శి మూతి బద్రి అన్నారు బుధవారం ఇటీవల పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు కిషన్ నాయక్ ను ఘనంగా సన్మానించి మాట్లాడారు. గిరిజన తండాలలో, గుడాలలో, మైదాన ప్రాంతంలో 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి నిరుపేద గిరిజన, దళిత, బలహీన వర్గాల కుటుంబాలకు అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా చైతన్య పరిచారన్నారు చదువుకోవడానికి ఫీజు లేనటువంటి విద్యార్థులకు అండగా ఉంటూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతూ, కష్ట కాలంలో అండగా ఉన్నారని నిరుపేద కుటుంబాలకు కరోనాకాలంలో తన వంతు బాధ్యతగా ఆదుకున్నారన్నారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టారన్నారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గట్టి శ్రీను, జిల్లా కార్యదర్శి ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, వాసం ఆనంద్ కుమార్ న్యాయవాది పాల్గొన్నారు.

దళిత గిరిజనుల ఉద్యమాలకు స్ఫూర్తి..

దళిత గిరిజన ఉద్యమాలకు స్ఫూర్తి ఆదర్శ ఉపాధ్యాయులకు గూగుల్ లోతు కిషన్ నాయక్ అని గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, వెంకన్న, హరినాయక్‌లు అన్నారు. ఇటీవల పదవి విరమణ పొందిన కిషన్‌నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ కిషన్ నాయక్, బానోతు సీతారాం నాయక్, రెడ్యానాయక్‌లు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' ఎఫెక్ట్..

తహశీల్దార్ ఆదేశాలు

నవతెలంగాణ-గార్ల:

ఆస్తి తీసుకొని రోడ్డుపై వదిలేసి అనే 'నవతెలంగాణ' దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి మండల తహశీల్దారు రవీందర్ స్పందించారు. మండల కేంద్రంలోని జెండా బజార్ కు చెందిన గాడిపెల్లి నర్సమ్మ అనే వృద్ధురాలును తన ముగ్గురు కుమారులు ఆస్తి పంచుకొని ఇంట్లో నుండి బయటకు గెంటివేయడంతో రోడ్డున పడ్డ సంగతి పాఠకులకు విధితమే. ఈఘటనపై స్పందించిన తహశీల్దార్ రవీందర్ వృద్ధురాలు నర్సమ్మ చిన్న కుమారుడు గాడిపెల్లి కృష్ణతో చరవాణిలో మాట్లాడారు. నేడు ముగ్గురు అన్నదమ్ములు, తమ తల్లిని తీసుకుని తహశీల్దారు కార్యాలయానికి కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తొర్రూరు:

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం తొర్రూరు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శివాలయం, మురళీకృష్ణ మందిరం, వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ పండుగ విశిష్టతను తెలిపారు. తొలి ఏకాదశి విశిష్టత ను వేద పండితులు వివరించారు. ఈకార్యక్రమంలో సుందరసత్సంగ్ సభ్యులు అను మాండ్ల మోహన్‌రెడ్డి, మాశెట్టి రమేష్, కూరపాటి వెంకటేశ్వర్లు, మాత మండలి సభ్యులు మాశెట్టి జమున, కాశేపల్లి అన్నపూర్ణమ్మ , మాశెట్టి. సరస్వతమ్మ, ఆలయ పూజారి కాసోజు సాయినాథ్ శర్మ పాల్గొన్నారు.



కేంద్ర మంత్రులను కలిసిన నాయకులు

నవతెలంగాణ-గూడూరు



కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను వేరువేరుగా ఢిల్లీలోని తన నివాసంలో బిజెపి జిల్లా నాయకులు యాప సీతయ్య , మేరెడ్డి సురేందలు మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. మహబూబాబాద్ జిల్లాకు సంబంధి పలు అంశాలపై చర్చించారు. సానుకూలంగా స్పందిస్తూ సంజయ్ వచ్చే నెలలో మానుకోట జిల్లాలో పర్యటన ఉంటుందని పేర్కొన్నారు జిల్లాకు కావలసిన నా పూర్తి స్థాయి సహకారాలు, ఎల్లవేళలా ఉంటాయని, కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కిరణ్ కుమార్, చందు, మోహన్‌లు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి సమస్యలపై ఎమ్మెల్యే కనకయ్య స్పందించాలి



అధికారుల సూచనల మేరకు దీక్షలు విరమణ

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రంలో ఉన్న ముప్పై పడకల ఆసుపత్రి లో వైద్యులు, సిబ్బందిని నియమించడానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య తక్షణమే స్పందించి వైద్యులు, సిబ్బంది నియామకానికి దృష్టి సారించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల డిమాండ్ చేశారు. స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరాహార దీక్షలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈదీక్షలకు సంఘీభావం గా మద్దతు తెలుపుతూ ప్రమీల మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా ఏజెన్సీ మండలంలో ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్ష గా మారుతుందని అందోళన వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులతో రోజుకు 60-70 రోగులు వైద్యం కోసం హాస్పిటల్ కు వస్తున్నారని ఒక్క వైద్యుడు, కొంత మంది సిబ్బంది వారికి ఎలా వైద్యం చేస్తారని ప్రశ్నించారు. రోగులు అత్యవసర వైద్యం నిమిత్తం రాత్రి వేళలలో హాస్పిటల్ కు వస్తే వైద్యులు లేక అనేక మంది చనిపోయిన ఘటన లు ఉన్నా జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు ఎందుకు స్పందించడం లేదని, వైద్యులను నియమించకపోవడం దారుణమన్నారు.గత మూడు రోజుల పాటు మహిళలు నిరాహార దీక్షలు చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే కనకయ్య దీక్షల వద్దకు వచ్చి కనీసం డిమాండ్‌లను తెలుసు కోకపోవడం విడ్డూరంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బదిలీల ప్రక్రియ నడుస్తోందని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకు వెళ్తామని జిల్లా వైద్యాధికారుల సూచనల మేరకు నిరాహార దీక్షలను విరమిస్తున్నామని, బదిలీల అనంతరం సీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయకుంటే దశలవారీగా అందోళనలు చేపడతామని హెచ్చరించారు. ముందుగాసీహెచ్‌సీ హాస్పిటల్ నుండి నెహ్రూ సెంటర్, మర్రి గూడెం ఆటో సెంటర్, మెయిన్ రోడ్డు, బయ్యారం రోడ్డు మీదుగా ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈదీక్ష లకు సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా, మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, నాయకులు టి.రమా, సిహెచ్.మౌనిక, వి.పద్మ, లక్ష్మీ, సక్కి, బుజ్జి, ఈశ్వరమ్మ, నాగమణి, సుజాత, నీలమ్మ, ఝాన్సీ, కోమల, వాణి, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండల రాజన్న, అలువాల వీరయ్య

నవతెలంగాణ-బయ్యారం:



ప్రస్తుత ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ రాజన్న, అలువాల వీరయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో కూలీ రెట్ల పెంపు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1948 కనీస వేతనాల చట్ట పకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు సామాజిక ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కనిస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలి కానీ ప్రభుత్వాలు ఆపని చేయడం లేదని, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. వీటిని కొని తినలేని పరిస్థితిలో వ్యవసాయ కార్మికులు అర్ధాకలితో జీవనం సాగిస్తున్నారని, వ్యవసాయ రంగంలో యాంత్రికంగా రావడం వల్ల సంవత్సరంలో 80 రోజుల నుండి 100 రోజుల వరకే పని దొరుకుతున్నదని, మిగతా రోజులు వలసలు పోవడం తప్ప మరో మార్గం లేకుండా పోయిందన్నారు. వ్యవసాయ కార్మికుని కుటుంబంలో విద్యా, వైద్యం ఖర్చులు భరించలేని భారంగా మారాయని, స్కూల్ ఫీజులు, పుస్తకాల ధరలు, మందుల ధరలు, ఆసుపత్రి ఫీజులు సెల్ ఫోన్ టీవీ చార్జీలు పెంచి పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని వారన్నారు. కనీస వేతనాలు అమలుకు జిల్లా లేబర్ డిపార్టుమెంట్ అధికారులు, రెవెన్యూ శాఖ ద్వారా గ్రామాల్లో డప్పు చాటింపులు చేసి విస్తృత ప్రచారం చేసి కనీస వేతనాలు అమలయ్యేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల నాయకులు ఎస్.మోహన్, సిలాస్, మారయ్య, వెంకటమ్మ పుష్ప, సుగుణ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాలను కాపాడే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి



బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలి

తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో గిరిజన హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని గిరిజన చట్టాలను కాపాడే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరి నాయక్ విజ్ఞప్తి చేశారు. బుధవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం స్థానిక పేరుమల్ల జగన్నాథం భవనంలో బానోత్ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ పోడు భూముల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని, కోరారు, అటవీ నియమాల చట్టంతో గిరిజన చట్టాలకు భంగం కలిగే ప్రమాదం ఉందని వెంటనే అటవీ నియమాల చట్టాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేసిన విభజన చట్టంలో బయ్యారం హక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని, ఇప్పటికైనా ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపట్టి ఏజెన్సీ ప్రాంత గిరిజన బిడ్డలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు, బెస్ట్ అవైలబుల్ పథకం కింద ప్రైవేట్ స్కూలుకు కేటాయించే సీట్ల సంఖ్యను పెంచాలని స్కాలర్‌షిప్‌లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని కోరారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా కేలూత్ సాయికుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రకటించారు. ఈసమావేశంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, శాంతి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు జి పార్వతి, ఎల్.శ్రీను నాయక్, బి.పూల్ సింగ్‌నాయక్, సీతారాం నాయక్, దేవానాయక్, సాయికుమార్‌లు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారథి రెడ్డి అన్నారు . బుధవారం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మతతత్వ విధానాలతో, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. దేశ జాతి సంపదలైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశ సంపదను దోచుకుంటుందన్నారు. సంస్కరణ పేరుతో కార్మిక చట్టాలను సవరిస్తూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచే విధంగా చట్టాలను తయారు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వమా లేక కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా దాట వేస్తుందన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, అవకాశాలు దొరుకుతాయన్నారు. మండల కేంద్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చున్నారు. గత ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వలన అనేక ప్రమాదాలతో కోట్లాది రూపాయల ఆస్తిని కోల్పోయారన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వమైన అగ్నిమాపక కేంద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని, ప్రజల పక్షాన అనునిత్యం ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించడం వలన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడుతారన్నారు. అదేవిధంగా కోరుకొండ పల్లి భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకురాలు పేర్ని మల్లమ్మ మరణించిన సందర్భంగా సంతాప సభ నిర్వహించారు . మల్లక్క తుది శ్వాస వరకు సీపీఐ పార్టీలో ఉంటూ మహిళలను చైతన్య పరచటంలో కీలకపాత్ర వహించిందన్నారు. పేర్ని మల్లక్క ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, జిల్లా కార్యక సభ్యుడు పెరుగు కుమార్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, బోన గిరి హైమావతి, గుండెల కొమరయ్య, గుండు సోమయ్య అందె గురువయ్య, ఎస్‌కే. ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆగష్టు 9న హైదారాబాద్ లోని జగ్జీవన్‌రాం భవన్ సరూర్‌నగర్‌లో జరిగే సేవాలాల్ సేనా రాష్ట్ర మహాసభకు జిల్లాలోని గిరిజనులు అధిక సంఖ్యలో తరలి రావాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోతు రాంబాబునాయక్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోతు రాంబాబునాయక్ ముఖ్యఅతిధిగా హజరై మహాసభకు సంబంధించిన కరపత్రాలు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గిరిజనులకు ఈప్రభుత్వంలో ప్రాధాన్యం లేదన్నారు. రాజకీయంగా, సామాజికంగా అణగ దొక్కుతున్నారని ఆరోపించారు. కావున సేవాలాల్ సేన సైన్యం బలోపేతంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ నాయక్, జిల్లా మహిళ అధ్యక్షురాలు శారద. వాలునాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



రుణమాఫీ నిబంధనలను సవరించి రైతులకు లబ్ధి చేకూరేలా చూడాలి

సీపీఐ (ఎం) జిల్లా నాయకులు గునిగంటి మోహన్

నవతెలంగాణ-చిన్నగూడూరు



రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలో గల అంశాలను సవరించి రైతులకు లబ్ధి చేకూరేలా చూడాలని సీపీఐ(ఎం) మానుకోట జిల్లా నాయకులు గునిగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవో ప్రకారం రేషన్ కార్డు ఆధారితంగా ఉన్న వారందరిని ఒకే కుటుంబంగా పరిగణించి కుటుంబాలలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన కుటుంబంలో విడిపోయిన వారికి రుణమాఫీ వర్తించదన్నారు. ఆధార్ కార్డు, పాసుబుక్, రేషన్ కార్డ్ ఒకటిగా ఉన్న వారికే వర్తింప చేశారన్నారు. ఆధార్ కార్డు లేని వారు పాసుబుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయన్నారు. పాస్ పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు, ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలిందన్నారు. రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఆధార్ కార్డు పాసుబుక్, రేషన్ కార్డు ఉన్న వారికే వర్తింపజేశారు. 2024 సంవత్సరం నుంచి కేసీఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలు చేసిన రుణమాఫీ కాకుండా రైతులు ఇంకా ఉన్నారనిని ఆ రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించాలి: సీఐ

నవతెలంగాణ-గూడూరు



రోడ్డు భద్రత నియమాలు పాటించాలని గూడూరు సీఐ బాబురావు ఎస్సై నగేష్‌లు అన్నారు. బుధవారం జాతీయ రహదారిపై 365 రోడ్డుపై భారీకేడ్లు ఏర్పాటు చేశారు. పలు దుకాణాల యజమానులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా గూడూరు సిఐ బాబురావు, మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజ్ కాలువలపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులను తొలగించాలని సూచించారు . ఇప్పటికే పలు దుకాణాల యజమానులకు చెప్పడంతో పాటు నోటీసులు కూడా జారీ చేసినట్లు స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి భారీకేడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఈచర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు అవకాశం లేకుండా, సురక్షిత ప్రయాణం జరిగేందుకు గూడూరు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-గూడూరు



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమున అన్నారు బుధవారం మండ లంలోని ఏజెన్సీ ప్రాంతం మట్టేవాడ గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి డ్రై డే నిర్వహించారు. తదుపరి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 43 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి , ముగ్గురికి రక్తనమనాలను సేకరించారు. ఈసందర్భంగా వైద్యాధికారి యమున మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తప్పనిసరిగా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈవైద్య శిబిరంలో మట్టెవాడ పల్లె దవఖాన డాక్టర్ నరేష్ , హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, ఏఎన్ఎంలు కవిత, పుష్పలత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు వేదికలలో రుణమాఫీ సంబరాలు

నవతెలంగాణ-బయ్యారం:

రైతు వేదికలలో రుణమాఫీ సంబరాలు నేటి నుంచి నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బానోత్ రాంజీ నాయక్ తెలిపారు. ఈ నెల 18న మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రిచే నేరుగా రుణమాఫీ లాంఛనంగా ప్రారంభంకానుంది. బ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారని, రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చని, వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. మండలలోని రైతులు కొత్తపేట రైతు వేదిక నందు తప్పనిసరిగా అధిక సంఖ్యలో పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇనుగుర్తిలో అంబరాన్నంటిన మొహర్రం వేడుకలు..

నవతెలంగాణ-ఇనుగుర్తి



ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం(పీర్ల పండుగ) ఒకటి. ఈపవిత్రమైన పండుగను తెలుగు రాష్ట్రాల్లో పది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ సమయంలో ఇస్లాం మతంలోని ప్రవచనాలు, మహ్మద్ ప్రవక్త బోధనలను వివరిస్తారు. మొహర్రం మాసంలో పదో రోజున పీర్ల దేవుళ్లను ఊరేగిస్తారు. అగ్ని గుండంలో దూకడం, అగ్గిలో నడవటం వంటివి చేస్తారు. హజరత్ ఇమాం హుసేన్ ను స్మరించుకుంటూ పంజా(పీర్ల దేవుళ్ల ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు.మండలకేంద్రంలో పీరీల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పీరిలను గ్రామంలోని వాడవాడల్లో అస్సోయ్, దూల అంటలూ ఊరేగించి ఇంటింటి తీసుకువెళ్లి గ్రామస్తులకు దర్శన భాగ్య న్ని కలిగించి ముజాఫర్లు ఆశీర్వాదం ఇచ్చారు. ప్రజలు పీరిలను దర్శించుకుని కానుకలను అందించి మొక్కులు తీర్చుకున్నారు. .ఈకార్యక్రమంలో ఇనుగుర్తి ముహర్రం కమిటీ నిర్వాహకులు ఖాజా పాషా, యాకూబ్ పాషా, రహీమ్ , ఇమ్మమ్, మహబూబ్ పాషా, హుస్సేన్, వజీర్, సుభాన్, మోను, కరీం, ఆసిఫ్, రహీమ్, యాకూబ్ , అనిల్, వెకన్న ,రాజు , మహేష్ , శివ మని, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

త్యాగానికి ప్రతీకగా మండల వ్యాప్తంగా బుధవారం మొహర్రం పండుగ వేడుకలను మేళతాళాలతో పట్టణ పురవీధులలో ఊరేగింపుగా చేసి ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన మొహర్రం ఉత్సవాలను హిందూ, ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పీర్ల నిర్వహకులు, ముస్లిం లు తదితరులు పాల్గొన్నారు.